మన సమగ్ర ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY




రాజన్న సిరిసిల్ల | శనివారం | 20.06.2026 | సంపుటి : 01 | సంచిక : 165 | పేజీలు : 12 | వెల : 2/-
RAJANNA SIRICILLA | SATURDAY | 20.06.2026 | Volume : 01 | Issue : 165 | Pages : 12 | Cost : 2/-

# పాఠశాలల్లోనే దేశ భవిష్యత్

## - నాణ్యమైన విద్యతో పాటు వసతి సౌకర్యాలు






**తెలంగాణలో విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులు**

**ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి**

**విద్యార్థులకు యంగ్ ఇండియా స్కూల్ కిట్స్ అందచేత**

**విద్యామంత్రిగా తానే నిరంతర పర్యవేక్షణ**

**ఎల్బీ స్టేడియం కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్,జూన్ 19 :** దేశ బవిష్యత్ పాఠశాలల్లోనే ఉందని గ్రహించి, అందుకు అనుగుణంగా తెలంగాణ విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పోరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దుతున్నామని అన్నారు. పేదలు ఆత్మన్యూన తకు లోనుకకాకుండా వారి పిల్లలకు కూడా ప్రైవేట్ తరహా విద్యను అందిస్తున్నామని అన్నారు. అందుకోసం విద్యార్థులు ఆత్మగౌరవంతో పాఠశాలకు వెళ్లేందుకు ఎడ్యుకేషన్ కిట్లను పంపిణీ చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యపై నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని చెప్పారు. అందుకోసం విద్యాశాఖను తానే స్వయంగా నిర్వహిస్తున్నానని మిగతా2లో...

# హైదరాబాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం

## - మణికొండ మల్కం చెరువు సమీపంలో కొత్త ఆఫీస్
## - జెండా ఎగురేసి ప్రారంభించిన జనసేనాని పవన్ కళ్యాణ్



**హైదరాబాద్,జూన్ 19 :** హైదరా బాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం అయ్యింది. పార్టీ అధినేత, ఎపి డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కార్యాల యాన్ని ప్రారంభించారు. హైదరాబా ద్‌లోని మణికొండ మల్కం చెరువు సమీపంలో నూ తనంగా నిర్మించిన జనసేన తెలంగాణ రాష్ట్ర కార్యాల యం శుక్రవారం ప్రత్యేక పూజా మిగతా2లో...

# 20 ప్రాంతాల్లో ఆధునిక ధాన్య సైలోలు

● ధాన్యం నిల్వ వ్యవస్థ ఆధునీకరణకు చర్యలు ● ప్రస్తుత కొనుగోలు వ్యవస్థ కొనసాగుతుంది ● ఎస్‌హెచ్‌జీలు, పీఏసీఎస్‌ల పాత్ర యథాతథం ● మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,జూన్ 19 :** రాష్ట్రంలో ధాన్యం నిల్వ వ్యవస్థను మరింత శాస్త్రీయంగా, ఆధునికంగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రధాన వరి ఉత్పత్తి జిల్లాల్లో 20 ప్రాంతాల్లో అత్యాధునిక సైలోల ఏర్పాటుపై ప్రభుత్వం పరిశీలన చేస్తున్నట్లు వెల్లడించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో శుక్రవారం ధాన్య నిల్వ, రవాణా రంగానికి చెందిన ప్రముఖ సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో వరి ఉత్పత్తి, ధాన్యం కొనుగోళ్లు ప్రతి ఏడాది పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిల్వ సామర్థ్యాలను కూడా పెంచాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. అందులో మిగతా2లో...

# సింగరేణి సమస్యలు పరిష్కరించాలి

**నాణ్యమైన యంత్రాలను సమకూర్చాలి**

**బాయిబాట కార్యక్రమానికి శ్రీధర్ బాబు ఆటంకాలు**

**టిఆర్‌ఎస్ అధ్యక్షురాలు కవిత విమర్శలు**


2లో

# భూవివాదాలు లేని తెలంగాణ నిర్మాణమే లక్ష్యం

## - రాష్ట్రంలో దశల వారీగా భూముల రీసర్వే
## - వచ్చేనెల నుంచి తొలిదశలో 2240 గ్రామాల్లో ప్రారంభం
## - రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్,జూన్ 19 :** భూ సమస్యలు, భూవివాదాలు లేని తెలంగాణను నిర్మించాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమ ంత్రి రేవంత్ రెడ్డిగారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో భూ సర్వే నిర్వహించాలని కీలక నిర్ణ యం తీసుకు ందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా భూముల రీసర్వే కార్యక్రమాన్ని వచ్చే నెల నుంచి దశల వారీగా ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. శుక్రవారం నాడు రెవెన్యూ అధికారులతో నిర్వహించిన టెలికా న్ఫరెన్స్‌లో మంత్రి గారు మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం 10,954 రెవెన్యూ గ్రామాలుండగా తొలి దశలో హైదరా బాద్ మినహా మిగిలిన 32 జిల్లాల నుంచి 70 గ్రామాల చొప్పున మొత్తం 2240 మిగతా2లో...



# కేంద్రం నిర్ణయం మేరకే కొంటే మీరెందుకు ?

● కాంగ్రెస్‌ది రైతు వ్యతిరేక విశ్వాస ఘాతక ప్రభుత్వం ● రాహుల్ జన్మదినం రోజే రైతు డిక్లరేషన్‌కు చెల్లుచీటీ ● రైతులపై విషం కక్కిన సిఎం రేవంత్ రెడ్డి ● రెండు బస్తాల యూరియాతో మిర్చి రైతులు ఏం కాను ● మీడియా సమావేశంలో ప్రభుత్వంపై హరీష్ విమర్శలు

**సిద్దిపేట,జూన్ 19 :** కేంద్రం కనీస మద్దతు ధర నిర్ణయించిన పంటలను మాత్రమే కొంటామంటే ఇక మీరెందుకని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలను బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు సూటిగా ప్రశ్నించారు. పేపర్ లెస్ కేబినెట్ అన్నారని.. కానీ మీది విశ్వాసం లేని కేబినెట్ అని అభివర్ణించారు. మీది విశ్వాఘాతుక ప్రభుత్వ మని రేవంత్ రెడ్డి సర్కారుపై నిప్పులు చెరిగారు. పంట కొనుగోలుపై కాంగ్రెస్ సర్కార్ చేతులెత్తేసి ందని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష మిగతా2లో...

# మైనర్ల డ్రైవింగ్‌ను క్షమించేది లేదు

**స్కూల్ పిల్ల భద్రతపై యాజమాన్యాలదే బాధ్యత**

**స్కూల్ యాజమాన్యాలతో భేటీఓ సిపి సజ్జన్నార్**



**హైదరాబాద్,జూన్ 19 :** మైనర్లు డ్రైవింగ్ చేస్తే అస్సలు క్షమించమని హైదరాబాద్ సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో 'స్కూల్ పిల్లల భద్రత'పై స్కూల్ యాజమాన్యాలు, సంబంధిత శాఖలతో ట్రాఫిక్ పోలీసులు సమావేశం మిగతా2లో...

## సిరిసిల్ల ప్రజల భద్రతే లక్ష్యం..

# ప్రతి కేసులో టౌన్ సీఐ శ్రీనివాస్



**సిరిసిల్ల, జూన్ 19:** సిరిసిల్ల పట్టణ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తూ టౌన్ సీఐ శ్రీనివాస్ ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు. పట్టణంలో జరిగే ప్రతి కేసును సవాల్‌గా తీసుకొని వేగవంతమైన దర్యాప్తు నిర్వహిస్తూ నేరస్తులను చట్టం ముందుకు తీసుకువస్తున్నారు. ఇటీవల జరిగిన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా మోసాలు, పోయిన వస్తువుల రికవరీ, చోరీ కేసుల ఛేదన, డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు వంటి పలు అంశాల్లో సీఐ శ్రీనివాస్ నాయకత్వంలో పోలీసులు విశేష ఫలితాలు సాధించారు. ప్రజల ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తున్నారు. పట్టణంలో నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతూ, యువతలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు ట్రాఫిక్ నిబంధనల అమలు లోనూ కఠినంగా వ్యవహరిస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను స్వయంగా తెలుసుకొని పరిష్కరించే ప్రయత్నం చేస్తున్న సీఐ శ్రీనివాస్ సేవలను స్థానికులు అభినందిస్తున్నారు. ప్రజల సహకారంతో సిరిసిల్లను మరింత సురక్షిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. "పోలీస్ సేవ ప్రజల కోసమే" అనే నినాదాన్ని ఆచరణలో చూపిస్తూ సిరిసిల్ల టౌన్ సీఐ శ్రీనివాస్ ప్రజల మన్ననలు పొందుతున్నారు.

# పాఠశాలల్లోనే దేశ భవిష్యత్

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. నగరంలోని ఎల్బీ స్టేడియంలో యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీని గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో కలిసి సీఎం ప్రారంభించారు. గురుకుల పాఠశాల విద్యార్థులకు 22 వస్తువులతో కిట్లు అందించారు. వసతి గృహ విద్యార్థులకు 10, పాఠశాల విద్యార్థులకు 7 వస్తువులతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ భాషా ప్రయుక్తరాష్ట్రంగానో, పాలనా సౌలభ్యం కోసమో ఏర్పడింది కాదని ఈసందర్భంగా అన్నారు. 60 ఏళ్ల సుదీర్ఘ పోరాటం, విద్యార్థుల ఆత్మబలిదానాలతో ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైంది. తెలంగాణ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు, ఉపాధి కోసం ఎంతోమంది త్యాగాలు చేశారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో ఉంది.. వాటిని పునరుద్ధరించాలన్నదే తన సంకల్పమని అన్నారు. విద్యాశాఖను గతంలో విధ్వంసం చేశారు. గత పాలకుల అరాచకంతో రాష్ట్రానికి వందేళ్ల నష్టం జరిగింది. తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ రూపొందించి ప్రక్షాళన చేపట్టాం అని వివరించారు. విధ్వంసమైన విద్యాశాఖను వికాసం వైపు నడిపించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం బడ్జెట్‌లో 8.5 శాతం నిధులు కేటాయించాం. వెనుకబడిన తరగతుల విద్యార్థుల కోసం రూ.26,600 కోట్లు ఖర్చు చేస్తున్నాం. వీటిని భావితరాల భవిష్యత్తును నిర్ణయించే పెట్టుబడులుగా భావిస్తున్నాం. ఆరుట్లలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో నో అడ్మిషన్ బోర్డు పెట్టారు. ప్రభుత్వ స్కూళ్లలో ఇలా బోర్డు పెట్టే పరిస్థితి వస్తుందని ఎవరూ ఊహించి ఉండరని అన్నారు. ఉద్యోగులకు జీతాల మాదిరిగానే ప్రతినెలా ఒకటో తేదీన విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు చెల్లిస్తున్నామని రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో హాస్టల్ విద్యార్థులకు ఈ ఛార్జీలు పెంచలేదని, తాము అధికారంలోకి వచ్చాక పెంచామని అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్‌తో పాటు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాలతో అధికారికంగా ప్రారంభమైంది. జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జనసేన జెండాను ఆవిష్కరించి కార్యాలయంలోకి అడుగుపెట్టారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి నమస్కరించి, రాష్ట్ర నాయకులతో ముచ్చటించారు. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (ఉఊఓఅ) ఎన్నికల్లో జనసేన పార్టీ బరిలోకి దిగుతుందని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఒంటరిగానైనా సరే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పోటీ చేస్తామని, క్షేత్రస్థాయిలో పార్టీకి బలం పెంచేందుకు త్వరలోనే తానే స్వయంగా తెలంగాణవ్యాప్తంగా పర్యటిస్తానని ఆయన ప్రకటించారు. ఈ క్రమంలోనే గ్రేటర్ ఎన్నికలను ఒక సవాల్‌గా తీసుకుని క్యాడర్‌ను సమాయత్తం చేసేందుకు ఈ నూతన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా మారిన జనసేన పార్టీ.. తెలంగాణపై తన రాజకీయ దృష్టిని కేంద్రీకరించింది. రాష్ట్రంలో పార్టీ విస్తరణ, సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా సరికొత్త వ్యూహాలతో దూకుడు పెంచింది. హైదరాబాద్‌లో ఇప్పటికే జనసేన పార్టీకి కార్యాలయం ఉన్నప్పటికీ.. తెలంగాణలో పార్టీ ఉనికిని మరింత బలంగా చాటేందుకు ఈ కొత్త ఆఫీస్‌ను అందుబాటులోకి తెచ్చారు. రాష్ట్రంలో పార్టీ చేరికలను ప్రోత్సహించేందుకు వీలుగా త్వరలోనే ఒక ప్రత్యేక 'జాయినింగ్స్ కమిటీ'ని కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యాలయం కేంద్రంగానే తెలంగాణలో సంస్థాగత నిర్మాణం, కమిటీల ఏర్పాటు, ఇతర రాజకీయ వ్యూహాలపై జనసేన నాయకత్వం దృష్టి సారించనుంది. ఇటీవలి కాలంలో పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ పెట్టడం, ఢిల్లీ వేదికగా జరిగిన 'సేన ప్రస్థానం' కార్యక్రమంలో తెలంగాణ రాజకీయాల గురించి ప్రస్తావించడం, అలాగే హనుమకొండలో తన అభిమాని నిరంజన్‌ను కలవడం వంటి వరుస పరిణామాలు జనసైనికుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఆంధ్రప్రదేశ్‌లో సాధించిన విజయ ఉత్సాహంతో తెలంగాణలోనూ జనసేనను ఒక బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా నిలబెట్టాలని పవన్ భావిస్తున్నారు. ఈ నూతన కార్యాలయం ప్రారంభోత్సవంతో తెలంగాణ రాజకీయాల్లో జనసేన తన తదుపరి పొలిటికల్ రోడ్ మ్యాప్‌ను ఎలా సిద్ధం చేసుకోబోతోందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# 20 ప్రాంతాల్లో ఆధునిక ధాన్య సైలోలు

(మొదటి పేజీ తరువాయి)

భాగంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సైలోల ఏర్పాటును ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. ప్రారంభ దశలో 50 వేల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యంతో సైలోల నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసే అవకాశాలను అధ్యయనం చేస్తున్నామని చెప్పారు. సైలోలు ప్రస్తుతం అమలులో ఉన్న ధాన్యం కొనుగోలు, నిల్వ వ్యవస్థలకు ప్రత్యామ్నాయం కాదని, వాటికి అనుబంధంగా పనిచేసే ఆధునిక మౌలిక వసతులుగా ఉపయోగ పడతాయని స్పష్టం చేశారు.'తెలంగాణలో రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లలో స్వయం సహాయక సంఘాలు, ఐకేపీ కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. భవిష్యత్తులో కూడా వారి పాత్ర కొనసాగుతుంది. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రస్తుత కొనుగోలు వ్యవస్థను కొనసాగిస్తూనే ఆధునిక సాంకేతికతను అనుసంధానం చేస్తాం' అని మంత్రి తెలిపారు. పంట కోతల అనంతరం నిల్వ నష్టాలను తగ్గించడం, ధాన్యం నాణ్యతను పరిరక్షించడం, రవాణా వ్యవస్థను వేగవంతం చేయడం, సరఫరా గొలుసును మరింత సమర్థవంతంగా మార్చడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన చెప్పారు. సమావేశంలో పాల్గొన్న సాంకేతిక నిపుణులు ఆధునిక సైలోల ద్వారా ధాన్యం స్వీకరణ నుంచి నిల్వ, రవాణా వరకు మొత్తం ప్రక్రియను ఆటోమేటెడ్ పద్ధతిలో నిర్వహించవచ్చని వివరించారు. డిజిటల్ నాణ్యత పరీక్షలు, యాంత్రిక అన్‌లోడింగ్, సెన్సార్ ఆధారిత పర్యవేక్షణ, శాస్త్రీయ నిల్వ విధానాల ద్వారా ధాన్య నాణ్యతను దీర్ఘకాలం కాపాడవచ్చని తెలిపారు. ÷-రస్తుతం కొనుగోలు కేంద్రాలు, నిల్వ కేంద్రాల వద్ద ఎదురవుతున్న కార్మికుల కొరత, రవాణా ఆలస్యం వంటి సమస్యలకు కూడా ఈ వ్యవస్థ సమర్థవంతమైన పరిష్కారం చూపగలదని మంత్రి అభిప్రాయపడ్డారు. ల్గ÷ల్వే అనుసంధానంతో కూడిన ఆధునిక లాజిస్టిక్స్ వ్యవస్థ ద్వారా ధాన్యాన్ని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు, దేశవ్యాప్తంగా వినియోగ కేంద్రాలకు వేగంగా తరలించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రధాన వరి ఉత్పత్తి జిల్లాల్లో సైలోల ఏర్పాటుకు అనువైన ప్రాంతాలు, నిల్వ సామర్థ్యాలు, పెట్టుబడి వ్యయం, అమలు విధానాలపై సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని మంత్రి సంబంధిత సంస్థలను ఆదేశించారు.'ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా, పంపిణీ వ్యవస్థలను మరింత బలోపేతం చేసి రైతులకు, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడం ప్రభుత్వ లక్ష్యంగా సాంకేతికతను వినియోగిస్తూ వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతాం' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# భూవివాదాలు లేని తెలంగాణ నిర్మాణమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

గ్రామాలను ఎంపిక చేసి రీసర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూమి రైతుకు కేవలం ఆస్తి మాత్రమే కాదని.. అది అతని జీవనాధారమని ప్రతి అంగుళం భూమికి స్పష్టమైన హద్దులు, ప్రతి సర్వే నంబర్‌కు భూదార్, ప్రతి రైతుకు భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణను భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ఈ రీ-సర్వే కార్యక్రమం చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో 1936 నాటి నిజాం కాలం సర్వే రికార్డులే ప్రధాన ఆధారంగా ఉన్నాయని, కాలక్రమేణా భూముల విభజనలు, ఉపసంఖ్యలు పెరగడం, పట్టణీకరణ విస్తరించడం, పరిపాలనా సరిహద్దులు మారడం వల్ల అనేక ప్రాంతాల్లో భూముల అసలు హద్దులపై స్పష్టత లేకుండా పోయిందన్నారు. ఈ పరిస్థితులకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం సమగ్ర రీ-సర్వే చేపడుతోందని తెలిపారు. భూ వివాదాల పరిష్కారంలో భాగంగా రాష్ట్రంలో నిజాం కాలం నుంచి నక్షాలు లేని 378 గ్రామాలను గుర్తించామని, వాటిలో ఇప్పటికే 5 గ్రామాల్లో రీ-సర్వే పూర్తి చేసి భూదార్ నంబర్లు కేటాయించినట్లు తెలిపారు. మిగిలిన 373 గ్రామాల్లో కూడా రోవర్స్ వంటి ఆధునిక సాంకేతికతతో సర్వే పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. గొలుసులు, కర్రలు, క్రాస్ స్టాఫ్, మెజరింగ్ టేప్ వంటి పాత సర్వే పరికరాలకు పూర్తిగా స్వస్తి చెబుతున్నామని మంత్రి తెలిపారు. డీజీపీఎస్, రోవర్స్, జీఐఎస్, క్యూజీఐఎస్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ శాస్త్రీయ పద్ధతిలో భూముల సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇప్పటికే 411 రోవర్స్ కొనుగోలు చేయగా, త్వరలో మరో 400 రోవర్స్ కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. భూముల రీ-సర్వే పూర్తయిన తర్వాత ప్రతి భూకమతానికి ఖచ్చితమైన హద్దులను నిర్ణయించి, ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేక భూదార్ నంబర్ కేటాయించనున్నట్లు మంత్రి తెలిపారు. ఆధార్ తరహాలో ప్రతి భూమికి ప్రత్యేక గుర్తింపుగా భూదార్ కార్డులు జారీ చేస్తామని చెప్పారు. డీజీపీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని క్యూజీఐఎస్ సాఫ్ట్‌వేర్‌లో నిక్షిప్తం చేసి భూ భారతి పోర్టల్‌లో నమోదు చేయనున్నట్లు తెలిపారు.తెలంగాణ ప్రాంతంలో 1948 నాటికి సుమారు 40 లక్షల సర్వే నంబర్లు ఉండగా, ప్రస్తుతం అవి 2 కోట్ల 29 లక్షలకు పెరిగాయని రాష్ట్రంలోని అన్ని సర్వే నంబర్లకు దశలవారీగా భూదార్ నంబర్లు కేటాయించేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ రూపొందించిందన్నారు. రీ-సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన మానవ వనరులను ప్రభుత్వం సమకూర్చిందని, 5,520 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లకు శిక్షణ ఇచ్చి లైసెన్సులు జారీ చేశామని, భూవిస్తీర్ణాన్ని బట్టి ప్రతి మండలానికి 4 నుంచి 6 మంది సర్వేయర్లను నియమించామని చెప్పారు. రాష్ట్రంలోని రెవెన్యూ గ్రామాలను క్లస్టర్లుగా విభజించి ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. భూముల రీ-సర్వే పూర్తయిన తర్వాత ప్రతి కమతానికి ఖచ్చితమైన సరిహద్దులు, ప్రత్యేక పటాలు సిద్ధమవుతాయని, తద్వారా భూ యాజమాన్యంపై ఎలాంటి వివాదాలకు తావు ఉండదన్నారు. భూ భారతి చట్టం ద్వారా సాగు భూముల రిజిస్ట్రేషన్లకు సర్వే పటం తప్పనిసరి చేసిన నేపథ్యంలో రీ-సర్వే ద్వారా భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ప్రక్రియలు మరింత పారదర్శకంగా, వేగవంతంగా మారనున్నాయని తెలిపారు.

# ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

రోజులవుతున్నా ఇచ్చిన గ్యారంటీల ఊసే లేదు. దీనిపై ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తే అడ్డమైన తిట్లు తిడుతున్నారు. వంద రోజుల్లో పిల్లలు పుడతారా అంటూ వింత మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌ను తిట్టుకుంటూ తిరిగితే చాలు, పాలన చేయనక్కర్లేదు అనే చందాన సీఎం వ్యవహార శైలి ఉందని విమర్శించారు. గత ప్రభుత్వం చేసిన పనులకు రిబ్బన్లు కట్ చేయడానికి సీఎం తన జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి శూన్యమైందని, కేవలం అప్పులే పెరిగిపోయాయని కేటీఆర్ ఆరోపించారు. ఈ కొద్ది కాలంలోనే ప్రభుత్వం దాదాపు 4 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిందని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో పేదలకు ఒక్క ఇల్లు కూడా కట్టి ఇవ్వలేదు గాని, 'హైడ్రా' పేరుతో ఉన్న ఇళ్లను మాత్రం నిర్దాక్షయంగా కూల్చుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులను 'దండుపాళ్యం ముఠా'తో పోల్చిన ఆయన, ఈ ప్రభుత్వాన్ని ఒక మాఫియా నడుపుతోందని, ఆ మాఫియాలో రేవంత్ రెడ్డి ఒక పిల్ల నాయకుడు అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి మరీ దారుణంగా తయారైందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం దగ్గర గోనెసంచులు కూడా లేవని, ఆ సంచులన్నీ ఢిల్లీకి పోతున్నాయని విమర్శించారు. రైతులకు ఇవ్వాల్సిన 'రైతుబంధు' డబ్బు బంద్ అయిపోయిందని, ఆ పైసలన్నీ రాహుల్ గాంధీ ఖాతాలో 'టింగ్ టింగ్' అని పడుతున్నాయని ఆరోపించారు. ప్రస్తుతం పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే, రైతులు ధాన్యం కుప్పలపైనే ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ పాలనలో ప్రజలకు మంచి, చెడు ఏంటో పూర్తిగా అర్థమైందన్న కేటీఆర్, కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలంతా కథానాయకులు కావాలని పిలుపునిచ్చారు. మల్కాజ్‌గిరి ప్రజలు , బిఆర్ఎస్ కార్యకర్తలు ఎటువంటి రౌడీలు, గుండాలకు భయపడాల్సిన అవసరం లేదని, పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# సింగరేణి సమస్యలు పరిష్కరించాలి

**పెద్దపల్లి,జూన్ 19 :**బాయి బాట' కార్యక్రమం చేపడితే రాజకీయంగా తమను అడ్డుకోవాలని మంత్రి శ్రీధర్‌బాబు పోలీసులను ఏర్పాటు చేశారని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ఆరోపించారు. ఎంత అడ్డుకుంటే అంత బలంగా ముందుకు సాగుతామన్నారు. బాయిబాట కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టును కవిత సందర్శించారు. కార్మికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులో ఉద్యోగులకు సౌకర్యాలు, సరైన యంత్రాలు, పనిముట్లు ఏర్పాటు చేయాలని కోరారు. సింగరేణి కార్మికులకు ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీలన్నీ వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింగరేణిలో క్వాలిటీ యంత్రాలు లేవు.. వారి భద్రతను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కల్వకుంట్ల కవిత అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు, స్థానిక మంత్రి శ్రీధర్ బాబు వైఖరిని ఎండగడుతూ ఆమె వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావుపై ఆమె చేసిన వ్యాఖ్యలు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. సింగరేణి కార్మికుల క్షేమమే తమకు ముఖ్యమని స్పష్టం చేసిన కవిత.. ప్రస్తుతం సింగరేణిలో కార్మికులకు కనీస నాణ్యత కలిగిన యంత్రాలు అందుబాటులో లేవని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాణాలను పణంగా పెట్టి పనిచేసే బొగ్గు గని కార్మికుల భద్రతను ప్రస్తుత ప్రభుత్వం గాలికొదిలేసిం దని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో సింగరేణి కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని హరీష్ రావే కాపాడుతున్నారు సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు.. స్థానిక మంత్రి శ్రీధర్ బాబు వైఖరిని తీవ్రంగా తప్పుబట్టారు. తాము సింగరేణి ప్రాంతాల్లో పర్యటిస్తుంటే మంత్రి శ్రీధర్ బాబు కావాలనే తమ పర్యటనలను అడ్డుకుం టున్నారని ఆరోపించారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకుండా అడ్డుకుంటూ, ఈ వ్యవహారం ద్వారా శ్రీధర్ బాబు రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు.

# కేంద్రం నిర్ణయం మేరకే కొంటే మీరెందుకు ?

(మొదటి పేజీ తరువాయి)

నేత రాహుల్ గాంధీ జన్మదినం నాడు రైతులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విషం కక్కారని మండిపడ్డారు. శుక్రవారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వరంగల్‌లో రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ ప్రకటించారని గుర్తు చేశారు. ఆయన జన్మదినం రోజే ఆ డిక్లరేషన్‌ను తెలంగాణ సీఎం బొందపెట్టారని హరీశ్ రావు విమర్శించారు. ధాన్యం ఏదైనా కనీస మద్దతు ధరతోపాటు బోనస్ కూడా ఇస్తామని నాడు రాహుల్ గాంధీ వరంగల్ వేదికగా ప్రకటించారని గుర్తు చేశారు. కానీ అందుకు భిన్నంగా కేంద్రం చెప్పిందే కొంటాం.. ఎంత కొనమంటే అంతే కొంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెలిపారు. తన బాధ్యత నుంచి తప్పించుకుంటుందంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం కొన్నా కొనకపోయినా.. అన్ని పంటలు కొన్నది కేసీఆర్ ప్రభుత్వమని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తన నిర్ణయం మార్చుకోవాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. కేంద్రం ఎంఎస్‌పి ప్రకటిస్తుంది తప్ప మక్కలూ, జొన్నలు కొనదా? అని అసహనం వ్యక్తం చేశారు. పప్పు దినుసులు, వేరుశనగ 25 శాతం మాత్రమే కేంద్రం కొనుగోలు చేస్తుందన్నారు. అంటే మిగతా పంటను రైతులు బయట అమ్ముకోవాలా? అని ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు. దళారుల దయాదక్షిణ్యంపై రైతులు ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొందని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. 50 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కేంద్రం కొంటుందని.. మిగతా పంటను రైతులు ఏం చేయాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలంటున్న రైతులకు ప్రభుత్వం భరోసా ఇస్తుందా అని అడిగారు. తడి గుడ్డతో రైతుల గొంతును రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోస్తుందన్నారు. రైతులు జీవితాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెలగాటం ఆడుతున్నాయన్నారు. ఎకరాకు రెండు బస్తాల యూరియా మాత్రమే.. అదీ నెలకు ఒకటి చొప్పున ఇస్తారట అంటూ ఆయన ఆందోళన చెందారు. రైతులంటే మీకు ఎందుకు ఇంత చిన్నచూపు అని మంత్రులను ఆయన ప్రశ్నించారు. యూరియా ఇచ్చే తెలివి కూడా లేదా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. మిర్చి రైతులు ఎకరాకు ఐదారు యూరియా బస్తాలు వాడుతారని.. మరి మీరు రెండే ఇస్తే మిగతాది ఎట్లా అని ప్రశ్నించారు. కేంద్రం 30 శాతం యూరియా ధరలు పెంచిందని వివరించారు. రెండు బస్తాల ఆలోచన విరమించుకోవాలని ప్రభుత్వానికి ఆయన హితవు పలికారు. 45 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయిల రైతు బంధు ఇస్తామన్నారని.. 90 రోజులు అయ్యిందని.. ఇప్పటికీ రైతుల ఖాతాల్లో నగదు మొత్తం పడలేదని విమర్శించారు. ఎకరాకు రూ.15 వేలు అన్నారని చెప్పారు. 2024-25 వానాకాలం పంటకు ఒక్క రూపాయి ఇవ్వలేదని.. పూర్తిగా ఎగ్గొట్టారని తెలిపారు.ల్గ÷తుబంధు కింద కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తం 5 పంటలకు రైతులకు రూ.29,358 కోట్లు బకాయి పడ్డిందని అన్నారు. రైతు బీమా ఆగలేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల చెప్పారని గుర్తు చేశారు. మరి ఈ ఏడాది జనవరి నుంచి నేటి వరకు రైతు బీమా ఆగిందా? లేదా చెప్పాలని మంత్రులను ఆయన బల్ల గుద్ది ప్రశ్నించారు. దీనిపై చర్చకు ఏ ఊరుకైనా పోదాం వస్తారా అని మంత్రులకు ఆయన సవాల్ విసిరారు.మొత్తం రాష్ట్రంలో 7,600 మందికి బీమా రాలేదని గణాంకాలతో సహా హరీశ్‌రావు వివరించారు. ఎందుకు భీమా రావడం లేదంటే.. ప్రభుత్వం ప్రీమియం కట్టలేదన్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో గురువారం మీరు కేబినెట్‌లో చేసిన తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అన్ని పంటలు యథావిధిగా కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి స్పష్టం చేశారు. తప్పుడు నిర్ణయం తీసుకున్నందుకు రైతులకు క్షమాపణ చెప్పాలని రేవంత్ సర్కార్‌ను హరీశ్ రావు డిమాండ్ చేశారు.

# మైనర్ల డ్రైవింగ్‌ను క్షమించేది లేదు

(మొదటి పేజీ తరువాయి)



నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. సిటీ పరిధిలో 3500లకు పైగా స్కూల్స్ ఉన్నాయని, వీటిలో 12 లక్షలకు పైగా విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. సేఫ్ స్కూల్ ఎన్విరాన్మెంట్ క్రియేట్ చేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పాటించడం అన్నది అలవాటుగా మారాలని సూచించారు. విద్యాసంస్థల్లో ర్యాంక్స్ ఇంపార్టెంట్ కాదని.. సేఫ్ ఎన్విరాన్మెంట్ ముఖ్యమని సీపీ స్పష్టం చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో స్కూల్ బస్సు డ్రైవర్లు పట్టుబడుతున్నారని తెలిపారు. విద్యార్థులు స్కూల్‌కు ఏ విధంగా వస్తున్నారనే దానిపై స్కూల్ యాజమాన్యం వద్ద పూర్తి రూట్‌మ్యాప్ ఉండాలన్నారు. పిల్లలు పాఠశాలకు వస్తున్నారంటే.. ఏం జరిగినా స్కూల్ యాజమాన్యానిదే బాధ్యత అని తేల్చిచెప్పారు. స్కూల్ బస్సులను నడిపే డ్రైవర్స్‌పై నిఘా ఉంచాలని సీపీ సూచించారు. ట్రాఫిక్ వాలంటీర్లు, మార్షల్స్‌ను విద్యాసంస్థలు నియమించుకోవాలని అన్నారు. పిల్లలు తెలిసీ తెలియక నేరాల్లో ఇన్వాల్వ్ అవుతున్నారని.. పిల్లలపై టీచర్స్, పేరెంట్స్ పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. స్కూల్ పరిసరాల్లో ఖచ్చితంగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. స్కూల్ పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులు అమ్మడం నేరమని... అలాంటి వాటిపై పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. దేశవ్యాప్తంగా ప్రతిరోజు 45 మంది విద్యార్థులు యాక్సిడెంట్లో చనిపోతున్నారని, యాక్సిడెంట్లు మర్డర్ల కంటే ప్రమాదకరమన్నారు. అందుకే స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించాలని సీపీ సజ్జనార్ వెల్లడించారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 19:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, నుగిల్లా మల్లయ్య కౌన్సలర్లు జగదీష్ మంతిని నర్సింగ్ గుజ్జుల కుమార్ మాజీ కౌన్సిలర్ భూతగడ్డ సంపత్ ఈర్ల స్వరూప మస్రత్ జంపయ్య పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, సురేష్ గౌడ్ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సాగుకు సిద్ధమైన పత్తి చేలు..

- వర్షాల కోసం ఎదురుచూస్తున్న రైతులు




**మంథని నియోజకవర్గం, జూన్ 19, ప్రజావాణి:** మంథని మండలంలో రైతులు పత్తి సాగుకు భూములను సిద్ధం చేసుకున్నప్పటికీ, వర్షాలు ఆలస్యం కావడంతో విత్తనాలు వేయడానికి నిరీక్షిస్తున్నారు. గత ఏడాది పత్తికి ఆశించిన ధర లభించకపోవడం, మరోవైపు వరి సన్నాల ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన బోనస్ రైతులను వరి సాగువైపు మళ్లిస్తోంది. గత సంవత్సరం మండలంలో సుమారు 9 వేల ఎకరాల్లో పత్తి సాగు జరగగా, ఈసారి దాదాపు 500 నుంచి 1000 ఎకరాల మేర సాగు విస్తీర్ణం తగ్గే అవకాశముందని రైతులు చెబుతున్నారు. వర్షాలు కురిసిన వెంటనే విత్తనాల విత్తన పనులు ప్రారంభించేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు.

# సామాజిక న్యాయం కోసం నిరంతర పోరాట యోధుడు రాహుల్ గాంధీ

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవీందర్ రావు



**రాయికల్, జూన్ 19 (ప్రజావాణి):** ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడు రాహుల్ గాంధీ అని కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవీందర్ రావు అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, భారతదేశానికి మార్గదర్శనం చేయగల యువ తేజం రాహుల్ గాంధీ అని, ఆయన పోరాటంతో బీజేపీ ఇతర పార్టీలతో జట్టు కట్టాల్సిన దుస్థితికి వచ్చిందని అన్నారు. దేశ స్వాతంత్ర్య అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వాలు రక్షణ రంగంలో భారత్‌ను అజేయశక్తిగా నిలిపాయని తెలిపారు. యువతకు ఉద్యోగాలు కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం యువతను నిరాశకు గురి చేస్తోందని, నిరుద్యోగ సమస్యను గుర్తించడంలో కేంద్రం విఫలమైందని ఆరోపించారు. దేశంలో సుస్థిర ప్రజా పాలన అందించగల ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని, మత ఛాందసవాదులు మతాల పేరు చెప్పి గెలిచే ప్రయత్నం చేసినా, బడుగు బలహీన వర్గాల సంక్షేమం గురించి ఆలోచించే రాహుల్ గాంధీ దేశంలోనే అత్యున్నత నాయకుడిగా పేరుపొందారని కొనియాడారు. దేశ భవిష్యత్తు మరింత బలంగా, అభివృద్ధి దిశగా సాగాలంటే రాహుల్ గాంధీ వంటి నాయకత్వం అవసరమని, ప్రజల పట్ల అంకితభావం కలిగిన నాయకుడు ఆయన అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, సింగిల్విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, కోల శ్రీనివాస్, సర్పంచ్ భారతపు రాజేష్, నాయకులు బాపురపు నర్సయ్య, తలారి రాజేష్, పడిగెల రవీందర్, మున్న, సామల్ల వేణు, అల్లె పురుషోత్తం, సింగని రమేష్, ఇర్ఫాన్, బొద్దుల శివ, కాశ వేణి రాజేష్, ఆరె శ్రీనివాస్, మన్నెగుండ్ల నర్సయ్య, బోదాసు జలపతి, ప్రసాద్, భూమేష్, ఇద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# శాయంపేటలో స్పీడ్ బ్రేకర్లు

- ఏర్పాటు చేయాలని సర్పంచ్ కి వినతిపత్రం



**ప్రజావాణి శాయంపేట :** మండల కేంద్రంలోని ప్రధాన రహదారుల మధ్య స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి రోడ్డు రవాణా ప్రమాదాల నివారణకు కృషి చేయాలని స్థానిక సర్పంచ్ ఉమా రవిపాల్ పంచాయతీ కార్యదర్శిలకు గ్రామ యువత వినతి పత్రం అందజేశారు స్పీడ్ బ్రేకర్లు మూలములుపుల వద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని సర్పంచ్ నీ కోరారు సర్పంచ్ మాట్లాడుతూ యువత ముందుకు వచ్చి వినతిపత్రం ఇచ్చినందుకు ఎంతో సంతోషకరంగా ఉందని అన్నారు వినతిపత్రంలో ఇచ్చిన హామీలను అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కారం అయ్యేల చేస్తాను అని అన్నారు

# మండల కేంద్రంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**ప్రజావాణి శాయంపేట** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దిక్సూచి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శుక్రవారం రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేసుకున్నారు. అనంతరం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ దాక జోడో యాత్ర చేసి దేశాన్ని సంఘటితం చేశారని , యూపీఏ హయాంలో రెండుసార్లు ప్రధాని పీఠాన్ని అధిరోహించే అవకాశం వచ్చినప్పటికీ తృణప్రయంగా పదవిని వదులుకున్న త్యాగశీలి అని కొనియాడారు. దేశంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో కులగణన అనే అంశాన్ని తీసుకువచ్చిన గొప్ప నాయకుడని అన్నారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమని, రాబోవు రోజుల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త రాహుల్ గాంధీని ప్రధాని చేయడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైనాల కుమారస్వామి, నిమ్మల రమేష్, దుబాస్ కృష్ణమూర్తి, వైద్యుల వెంకటరాజిరెడ్డి, సర్పంచ్ గజ్జి ఐలయ్య, మామిడిపల్లి సాంబయ్య మసికే కుమార్ బాసని రవి, జగన్, లాడే రాజ్ కుమార్, మారపెల్లి రాజేందర్, వడ్డేపల్లి శ్రీను, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు--మన బడి బలోపేతానికి సర్పంచ్ కృషి

- కుర్మపల్లి పాఠశాలలో బడి బాటకు విశేష స్పందన - 15 మంది నూతన ప్రవేశాలు



**రాయికల్: జూన్ 19 (ప్రజావాణి):** ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యార్థుల నమోదు పెంపు లక్ష్యంగా నిర్వహిస్తున్న "బడి బాట" కార్యక్రమంలో భాగంగా మండలంలోని కుర్మపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలో శుక్రవారం ప్రత్యేక ప్రవేశాల కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మ్యాకల మల్లేశం, ఉపసర్పంచ్ పుల్ల లత-మల్లేష్ తమ కుటుంబాలకు చెందిన ఇద్దరు పిల్లల చొప్పున ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలు చేయించి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, గ్రామ ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటికి వెళ్లి 5 సంవత్సరాలు నిండిన చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను ప్రోత్సహించారు. గ్రామంలోని ప్రతి బడిఈడు చిన్నారి విద్యను అభ్యసించేలా కృషి చేయాలని సర్పంచ్ మల్లేశం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ ఫలితంగా పాఠశాలలో నూతనంగా 15 మంది విద్యార్థులు ప్రవేశాలు తీసుకున్నట్లు ప్రధానోపాధ్యాయులు ఎలిగేటి రాజకిశోర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు పలు సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దయ్యాల కొమురవ్వ, ఉపాధ్యాయురాలు వొడ్నాల ప్రియాంక, దయ్యాల మంజుల, పుల్ల మానస, పుల్ల తిరుమల, పుల్ల గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు నిర్ధారణ పరీక్షలతోనే క్షయ నివారణ సాధ్యం

- జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్



**రాయికల్, జూన్ 19 (ప్రజావాణి):** ముందస్తు నిర్ధారణ పరీక్షలతోనే క్షయ నివారణ సాధ్యమని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్ అన్నారు. రాయికల్ బస్తీ దావఖాన సమీపంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం డిజిటల్ మొబైల్ ఎక్స్-రే మిషన్‌తో క్షయ నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, నూతన ఎక్స్-రే మిషన్ సాయంతో గ్రామీణ ప్రాంతాల్లోనే ఎక్స్-రే తీసి వెంటనే క్షయ నిర్ధారణ చేస్తున్నామన్నారు. దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో సుమారు 100 మందికి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రవీందర్, కౌన్సిలర్ పుర్రె శ్రీధర్, వైద్యాధికారి సతీష్ కుమార్, బస్తీ దావఖాన వైద్యాధికారి డాక్టర్ సమీర్, హెచ్ఈఓ సత్యనారాయణ, ఆరోగ్య పర్యవేక్షకులు మంకిడి శ్రీనివాస్, ఇల్లెందుల శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్, ఏఎన్ఎంలు సరిత, ఫాతిమా, రేడియోగ్రాఫర్ వికాస్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గానుగబండ అంగన్వాడీ సెంటర్ లో ఘనంగా అక్షర అబ్యాస కార్యక్రమం

- అంగన్వాడీ స్కూల్ లో పిల్లలను చేర్పించడం వల్ల పిల్లల మేధో శక్తి అభివృద్ధి చెందుతుంది.
- పోకల వెంకమ్మ అంగన్వాడీ టీచర్



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 19** చిన్నపిల్లలను పాఠశాలలో చేర్పించటం కంటే ముందు అంగన్వాడి పాఠశాలలకు పంపడం వల్ల వారికి మేదోశక్తి పెరుగుతుందని అలాగే క్రియేటివ్ నాలెడ్జ్ ఉత్పన్నం అవుతుందని, కావున తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలల కంటే ముందు అంగన్వాడి లకు పంపించాలని అంగన్వాడీ టీచర్ పోకల వెంకమ్మ పిల్లల తల్లి తండ్రులను కోరారు. ఈ రోజు గరిడేపల్లి మండలం లోని గానుగబండ అంగన్వాడి 1ర్ సెంటర్ లో అక్షరభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నూతనంగా ఈరోజే అంగన్వాడీలో చేరిన పిల్లలకు అక్షరాభ్యాసం చేయించినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలకు తమ పిల్లలను పంపే కంటే ముందు, ఐదు సంవత్సరాలలోపు పిల్లలను అంగన్వాడి స్కూల్ కు పంపించడం ద్వారా వారి తెలివితేటలు పెరిగే అవకాశం ఉండడంతో పాటు, పిల్లలలో చురుకుదనం మరింత పెరుగుతుందని, తద్వారా విద్యలో ఉన్నతంగా రాణించడానికి అవకాశం ఉంటుందని ఆమె అన్నారు. రాబోయే కాలంలో మరింత మంది విద్యార్థులను అంగన్వాడీ లలో చేరే విధంగా తల్లిదండ్రులతో పాటు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ తాళ్ల అనిత, అమరారపు సత్యవతి, గోధుముల లిఖిత, ఈశ్వరాచారీ, హిమాంబి, అక్కమ్మ, రేణుక, తిరపమ్మ, అనూష, గోవిందమ్మ, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# విద్యార్థులకు కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శానిటరీ ప్యాడ్ల పంపిణీ




**పాల్వంచ/మన ప్రజావాణి (జూన్ 19):** పాల్వంచ మండలంలోని జగన్నాధపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న బాలికలకు శుక్రవారంరోజు కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శానిటరీ ప్యాడ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కొల్లి ఫౌండేషన్ అధ్యక్షురాలు కల్పనా చౌదరి విద్యార్థినులకు సానిటరీ ప్యాడ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత సంవత్సరాల్లో నిర్వహించిన విద్యా సంవత్సరం పరిశీలనల్లో ఆడపిల్లలు పాఠశాలను మానివేయడానికి (స్కూల్ డ్రాప్ అవుట్) కారణమయ్యే అంశాలలో రుతుక్రమ పరిశుభ్రత, ఆరోగ్య సంబంధిత సమస్యలు కూడా ఒకటిగా గుర్తించామని తెలిపారు. విద్యార్థినుల విద్యతో పాటు వారి ఆరోగ్యం, భద్రత పట్ల కూడా కొల్లి ఫౌండేషన్ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆడపిల్లల హాజరు శాతాన్ని పెంచడం, వారికి రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహన కల్పించడం, విద్యను మధ్యలో నిలిపివేయకుండా ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అలాగే విద్యార్థినులందరూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై, మంచి విద్యను అభ్యసించి, ఉత్తమ ఫలితాలు సాధించి తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, కొల్లి ఫౌండేషన్ కోఆర్డినేటర్ రూప్లా నాయక్, విద్యార్థినులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# మల్లెపల్లి లో బెల్ట్ షాపులు మూసివేయాలని ఆర్డీవోకు వినతి పత్రం



**మంథని నియోజకవర్గం, జూన్ 19, ప్రజావాణి :** మంథని మండలంలోని మల్లేపల్లి గ్రామంలో అక్రమంగా కొనసాగుతున్న బెల్ట్ షాపులను తక్షణమే మూసివేయాలని మాజీ సర్పంచ్ ఎరుకల తిరుపతమ్మ-రవి ఆధ్వర్యంలో గ్రామస్థులు ఆర్డీఓకు వినతిపత్రం సమర్పించారు. బెల్ట్ షాపుల కారణంగా యువత మద్యానికి బానిసలవుతుండడంతో పాటు కుటుంబాల్లో ఆర్థిక, సామాజిక సమస్యలు పెరుగుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో శాంతిభద్రతలకు భంగం కలుగుతోందని, మహిళలు, వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం మద్యం నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నప్పటికీ గ్రామాల్లో అక్రమ విక్రయాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని విమర్శించారు. గ్రామ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని బెల్ట్ షాపులను గుర్తించి మూసివేయడంతో పాటు అక్రమ మద్యం విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్డీఓను కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్డీఓ ను కలిసిన ఉద్యమ కారులు



ప్రజావాణి శాయంపేట ం:నూతనంగా పదవి బాధ్యతలు తీసుకున్న పరకాల ఆర్డిఓ డి ఎస్ వెంకన్న ను ఉద్యమకారుల జిల్లా అధ్యక్షుడు పొడిశెట్టి గణేష్, ఉద్యమకారుల రాష్ట్ర కార్యదర్శి గజ్జి శంకర్ మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్ప గుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యమ కారుల సమస్యలు ఉద్యమ కారులకు ఇచ్చే 25 వేల పెన్షన్ గౌరవ వేతనం,250 గజాల ఇంటి స్థలం సమస్యలను ఆర్డిఓకు వివరించారు.తమ సమస్యలు సానుకూలంగా స్పందించి అమలు చేస్తారని తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు జిల్లా వైస్ ప్రెసిడెంట్ పల్లె బోయిన సారయ్య, , దర్శనం గౌడ్ రవీంద్ర చారి, తల్లి దివ్యాంగుల సేవాసమితి మండల అధ్యక్షుడు ఎర్ర తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎడవల్లి చంద్రశేఖర్ రెడ్డి



గరిడేపల్లి ప్రజావాణి జూన్ 19: గరిడేపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎడవల్లి చంద్రశేఖర్ రెడ్డి నియామక ఉత్తర్వులను బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి వారిని నూతనంగా జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమించడం జరిగినది బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కుక్కడకు వెంకటేశ్వర్లు గౌడ్ ఆధ్వర్యంలో వారికి ఘనంగా సన్మానం చేయడం జరిగినది ఎడవల్లి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో బిజెపి బలోపేతానికి కృషి చేస్తానని చెప్పడం జరిగినది వారికి ఈ సందర్భంగా ఘనంగా సన్మానం చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఓబిసి జిల్లా నాయకులు జెనిగలశ్రీనివాస్ గౌడ్ , జిల్లా కౌన్సిలింగ్ నెంబరు నర్సింగ్ అంజయ్య ,జిల్లా నాయకులు రావుల ఆంజనేయులు గౌడ్ , మండల సీనియరూ నాయకులు తాళ్ల నరేష్ ,మండల ప్రధాన కార్యదర్శి కాంపాటి రాజు, మండల ఉపాధ్యక్షులు నర్సింగ్ నాగ సైదులు, తెలగొర్ల వీరబాబు, అనంత్ వెంకటేశ్వర్లు, మామిడి సత్యనారాయణ, సీనియర్ నాయకులు గుగులోతు రాజు నాయక్ ,తదితరులు పాల్గొన్నారు

## దేశ భావితరాల భవిష్యత్తుకు దిక్సూచి రాహుల్ గాంధీ-కక్కిరాల రమేష్

● ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



ప్రజావాణి, దమ్మపేట, జూన్ 19: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ భవితకు దిక్సూచి అని, ఆయనను భావి భారత ప్రధానిగా చూడడమే యావత్ దేశ ప్రజల ఆకాంక్ష అని దమ్మపేట పట్టణ కేంద్రంలోని వైయస్సార్ విగ్రహం వద్ద భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మరియు దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కక్కిరాల రమేష్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ 56వ జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం వేడుకలు ఘనంగా జరిగాయి. దమ్మపేట మండల అధ్యక్షులు కక్కిరాల రమేష్ మరియు డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దమ్మపేట మండలం ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సమగ్రత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ త్వరలోనే ప్రధాని పీఠాన్ని అధిరోహించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాపక్షపాతి అయిన ఆయన నాయకత్వంలో దేశం మరింత ప్రగతి పథంలో పయనిస్తుందని ఆకాంక్షించారు. ?ఈ కార్యక్రమంలో చిన్నంశెట్టి యుగంధర్,పగడాల రాంబాబు,దమ్మపేట టౌన్ ప్రెసిడెంట్ చిన్నంశెట్టి చిట్టిబాబు బాబు,చిలక శీను అన్నవరపు నాగేంద్ర,ముస్లిం మైనార్టీ మండల నాయకులు ఎస్కే రఫీ మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జంకిలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



బెజ్జంకి,జూన్ 19 (ప్రజావాణి):సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో, కాంగ్రెస్ నాయకులతో కలసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చిలివేరు శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య, మాజీ టెంపుల్ చైర్మన్ జెల్లా ప్రభాకర్, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, ఐలేని శ్రీనివాస్ రెడ్డి,బేగంపేట్ ఉపసర్పంచ్ మధుసూదన్ రెడ్డి, తలారివనపల్లి సర్పంచ్ గండికోట సురేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు శానగొండ శరత్, ఇస్కిల్ల ఐలయ్య, ఏఎంసీ డైరెక్టర్ బోనాల మల్లేశం, సంగ రమేష్, బండి వేణు, గుండారం మాజీ సర్పంచ్ కోనే అచ్చయ్య, శానగొండ శ్రావణ్, పొట్లపల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

● ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నేతలు



మంథని నియోజక వర్గం, జూన్ 19, ప్రజావాణి:మంథనిలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ తదితరులు రాహుల్ గాంధీ రాజకీయ ప్రస్థానం, భారత్ జోడో యాత్రలు, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఆయన చేస్తున్న కృషిని కొనియాడారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో మంథని అభివృద్ధి పథంలో సాగుతోందని పేర్కొన్నారు. యువత, రైతులు, పేదల సంక్షేమం కోసం రాహుల్ గాంధీ నిరంతరం పోరాడుతున్న నాయకుడని అభివర్ణించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# చెంచు కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- అర్హులైన చెంచు కుటుంబాలకు ప్రత్యేక నిధులతో షెడ్ల నిర్మాణం పూర్తి
- అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు జూలై 31 నాటికి పూర్తి చేయాలి
- పారుపల్లి చెంచు గూడెం, పాఠశాల, తహసీల్దార్ కార్యాలయం, ధర్యాపూర్ మోడల్ స్కూల్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్











మంథని నియోజకవర్గం, జూన్-19, ప్రజావాణి:సంచార జీవులైన చెంచు కుటుంబాలకు అవసరమైన అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామంలో చెంచుల నివాస గృహాలను, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, ముత్తారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ నిర్మాణ పనులను, ధర్యాపూర్ మోడల్ స్కూల్‌ను పరిశీలించారు.ఈ సందర్భంగా పారుపల్లి గ్రామంలోని సంచార జీవులైన 15 చెంచు కుటుంబాల వారికి అవసరమైన ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, అర్హులైన వారికి పెన్షన్లు ఇటీవల కలెక్టర్ చెరువతో అధికారులు అందించారు.పారుపల్లి మండల పరిషత్ ప్రైమరీ స్కూల్లో కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులకు అడ్మిషన్లు అందించారు, అర్హులైన చెంచు కుటుంబాలకు కలెక్టర్ ప్రత్యేక నిధుల ద్వారా షెడ్ల నిర్మాణం పూర్తి చేశారు. చెంచు కుటుంబాల కోసం ఇప్పటికే నిర్మించిన 10 గృహాలను పరిశీలించిన కలెక్టర్, వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చేపడుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను వేగవంతం చేసి జూలై 31 నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ముత్తారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ధర్యాపూర్ మోడల్ స్కూల్‌ను సందర్శించిన కలెక్టర్, పాఠశాల ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమిని లెవెలింగ్ చేసి విద్యా అవసరాలకు అనుగుణంగా వినియోగించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ముత్తారం తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో సురేష్, ఏఈలు, డిఇలు, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం అభివృద్ధి చూసి భయపడుతున్న పుట్ట మధుకర్...

- మంథనిలో రాజకీయ మనుగడ కోసమే చౌకబారు ఆరోపణలు.
- మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్.





రామగిరి, మన సమగ్ర ప్రజావాణి జూన్ 19:రామగిరి మండలం రత్నాపూర్ గ్రామం లో మంథని బ్లాక్ కాంగ్రెస్ కార్యాలయంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ కాటం సత్యం ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ....మంథని నియోజకవర్గం లో మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ వ్యాఖ్యలపై స్పందనినిన్న మంథని నియోజకవర్గంలో పెద్దపల్లి జిల్లా జెడ్పీ మాజీ చైర్మన్ పుట్ట మధుకర్ మాట్లాడిన తీరు హాస్యాస్పదం.ఆయన మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం దేవస్థానం గురించి మంథని నియోజకవర్గంలో ప్రెస్ మీట్ పెట్టి,ఈ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేక ఇటువంటి వ్యాఖ్యలు చేయడం సరికాదు.ఒకవైపు మా నాయకుడు శ్రీధర్ బాబు రోడ్లు,డ్రైనేజీలు,కుల సంఘాలకు కమ్యూనిటీ భవనాలు,హాస్పిటల్స్ ఇలా ప్రతి పేదవానికి ఏదో ఒక రూపంలో లబ్ధి చేకూర్చేలా పని చేస్తున్నారు.దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించి, మొన్న జరిగిన అంత్య పుష్కరాల సందర్భంగా తెలంగాణ నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు వచ్చి స్వామి వారి ఆశీర్వాదం పొందారు.ఈ ప్రాంతం సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశంతో శ్రీధర్ బాబు ప్రభుత్వ పరంగా నిధులు వెచ్చించి పనులు చేయిస్తున్నారు.అయితే, పుట్ట మధుకర్ దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీపై,మా మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేశారు.పనులే ప్రారంభం కాకముందే,కాళేశ్వరం పునర్నిర్మాణం కోసం ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 198 కోట్లు,అదనంగా రూ. 68 కోట్ల నిధులపై 100 కోట్లు జేబులోకి వెళ్ళినయ్ అని ఆయన ఆరోపించడం విడ్డూరం.పనులు మొదలుకాకుండానే వంద కోట్లు జేబులోకి ఎలా వస్తాయని ప్రజలు ఆలోచిస్తున్నారు.అసలు వంద కోట్లు జేబులోకి వచ్చే సిస్టమ్ గడిచిన 10 ఏళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో మీకు అలవాటు ఉందేమో కానీ, మా నాయకుడికి అలాంటి అలవాట్లు లేవు.గతంలో మీ ప్రభుత్వ హయాంలో యాదాద్రి పుణ్యక్షేత్రం అభివృద్ధి పేరుతో ఎన్ని వందల కోట్లు మీ వాళ్ళు జేబులు నింపుకున్నారో ముందు మీరు చెప్పాలి.మా ప్రభుత్వం కాళేశ్వరం మాత్రమే కాకుండా, వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం, మంచిర్యాల జిల్లా గూడెం గుట్టలో కూడా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్వయంగా వచ్చి శంకుస్థాపనలు చేశారు. రాష్ట్ర ప్రజలందరూ హర్షిస్తుంటే,మీ ఉనికిని చాటుకోవడానికి ఇలాంటి చౌకబారు మాటలు మాట్లాడటం మానుకోవాలి. ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతమైతే సహించేది లేదని హెచ్చరించడం జరిగింది.

# పెద్దపల్లిలో తెలంగాణ రక్షణ సేన చీఫ్

● కల్వకుంట్ల కవిత ప్రెస్‌మీట్




ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 19: కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కార్మికులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత విమర్శించారు. సింగరేణి ప్రాంతంలో జరుగుతున్న "బాయిబాట" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పెద్దపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.గత నాలుగు రోజులుగా చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, రామగుండం, మంథని ప్రాంతాల్లోని బొగ్గు గనులను సందర్శించి కార్మికులు, రైతులు, ప్రజల సమస్యలను తెలుసుకున్నామని తెలిపారు. శనివారం భూపాలపల్లి ప్రాంతంలోని బొగ్గు గనులను సందర్శించనున్నట్లు చెప్పారు.
మంచిర్యాల, ఆసిఫాబాద్, పెద్దపల్లి జిల్లాల్లో ప్రజల సమస్యలను పక్కనపెట్టి అక్రమ సంపాదన, ఇసుక, మట్టి, బూడిద దందాలకు పాల్పడుతున్నారని రాష్ట్ర మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుపై ఆరోపణలు చేశారు. సింగరేణి ప్రాంత వనరులను దోచుకుంటున్నారని విమర్శించారు.రాష్ట్రంలో రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని, కల్లాల వద్ద వరి కొనుగోళ్ల ఆలస్యం కావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.కొంతమంది రైతులు ఆత్మహత్యాయత్నాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో అన్ని రకాల వడ్లకు బోనస్ ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పుడు కొన్ని రకాల వడ్లకే బోనస్ పరిమితం చేస్తోందని విమర్శించారు. రైతు భరోసా చెల్లింపులు, యూరియా సరఫరాలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. యూరియా యాప్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాల భర్తీని కూడా ప్రభుత్వం ఆలస్యం చేస్తోందని, ప్రజా సమావేశాల కోసం ఉద్యోగాల పంపిణీని వినియోగిస్తోందని ఆరోపించారు.పెద్దపల్లి జిల్లాకు సంబంధించిన పత్తిపాక రిజర్వాయర్, ఎస్సారెస్పీ కాలువ మరమ్మతులు, ముక్తేశ్వరం ప్రాజెక్టు, మంథని--ముత్తారం లింకేజీ పనులు, భూపాలపల్లి బ్యాక్‌వాటర్ బాధిత రైతులకు నష్టపరిహారం వంటి అంశాలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.రామగుండం ప్రాంతంలో కాలుష్యం తీవ్రంగా పెరిగిందని, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. ఎన్టీపీసీ సహా కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికుల కోసం ఈఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటు చేయాలని స్థానిక ఎంపీని కోరారు.రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య కూడా తీవ్రంగా ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం భారీ స్థాయిలో ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి చాలా తక్కువ నోటిఫికేషన్లు మాత్రమే విడుదల చేసిందని విమర్శించారు. కనీసం 20 వేల ఉద్యోగాలతో కొత్త నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సింగరేణి కార్మికులు, రైతులతో తమ పార్టీకి సుదీర్ఘ అనుబంధం ఉందని, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతామని చెప్పారు. రాష్ట్రంలో అవినీతి రహిత పాలనకు ప్రజలు ప్రత్యామ్నాయాన్ని కోరుకుంటున్నారని, ఆ ప్రత్యామ్నాయంగా తెలంగాణ రక్షణ సేన ఎదుగుతుందని కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు.

## కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో అదనపు కలెక్టర్ యువరాజ్ మార్మట్ ఆకస్మిక పర్యటన



జూన్ 19, (ప్రజావాణి): కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మార్మట్ శుక్రవారం కాగజ్‌నగర్ మున్సిపాలిటీ కార్యాలయాన్ని సందర్శించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పట్టణంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పారిశుధ్య నిర్వహణ, పన్నుల వసూళ్లు, ప్రజలకు అందుతున్న సేవలపై సంబంధిత అధికారులతో సమీక్షించి పలు సూచనలు చేశారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ షహీన్ సుల్తానా, వార్డు కౌన్సిలర్లతో సమావేశమై పట్టణ అభివృద్ధి పనుల పురోగతిపై చర్చించారు. ప్రజలకు నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తదుపరి ఎల్లగౌడ్ తోట పార్కును సందర్శించిన అదనపు కలెక్టర్ అక్కడ చేపట్టిన అభివృద్ధి పనులు, పారిశుధ్యం, పచ్చదనం, సందర్శకులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. పార్కు నిర్వహణను మరింత మెరుగుపరచడంతో పాటు పచ్చదన పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ.బి. రామాదేవి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం. శంకర్, పర్యావరణ ఇంజనీర్ డి. ప్రణీల్ కుమార్, ఇతర శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# భూధార్ సర్వే, భూభారతి దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి

- రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. లోకేష్ కుమార్
- సాదా బైనామా, రీ-సర్వే ప్రక్రియలను గడువులోగా పూర్తి చేయాలి
- రెవెన్యూ సేవలను ప్రజలకు పారదర్శకంగా అందించాలి






**భద్రాద్రి జిల్లా బ్యూరో మన ప్రజావాణి (జూన్ 19):** భూధార్ సర్వే, భూభారతి దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని, సాదా బైనామా, నాన్-కడాస్ట్రల్ గ్రామాల రీ-సర్వే ప్రక్రియలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సేవలను ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా అందించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. శుక్రవారం రోజు హైదరాబాద్ నుండి పలు జిల్లాల కలెక్టర్లతో భూధార్ సర్వే, భూభారతి, సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, నాన్-కడాస్ట్రల్ గ్రామాల రీ-సర్వే, నక్షా కార్యక్రమం తదితర అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఆయన సమీక్ష నిర్వహించారు. జిల్లాల వారీగా పురోగతిని పరిశీలిస్తూ పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ఐడీఓసీ కాలనీలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ అంకిత్ హాజరయ్యారు. జిల్లాలో భూధార్ సర్వే, భూభారతి దరఖాస్తుల పరిష్కారం, రీ-సర్వే, నక్షా కార్యక్రమాల పురోగతిపై వివరాలను రాష్ట్ర అధికారులకు నివేదించారు. ఈ సమావేశంలో ల్యాండ్ సర్వే ఏడీ శ్రీనివాసరావు, మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌రావు, తదితర అధికారులు పాల్గొన్నారు.

# బేగంపేట ప్రభుత్వ పాఠశాలలో పలు నిర్మాణాలకు భూమి పూజ



**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి జూన్ 19**ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంజూరు చేసిన నిధులతో నిర్మాణ పనుల కొరకు రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం భూమి పూజ చేశారు.దాసరి శివ మాట్లాడుతూ.. ప్రజాపాలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యానికి పెద్దపీట వేస్తుండగా మంత్రి శ్రీధర్ బాబు బేగంపేట గ్రామంలోని జిల్లా పరిషత్,ప్రాథమిక పాఠశాలలకు ఇరవై లక్షల రూపాయలను మంజూరు చేశారని తెలిపారు.గతంలోనే పాఠశాలలకు ప్రహరీ గోడ నిర్మాణాలను పూర్తి చేసి విద్యార్థులకు అధునాతన మూత్రశాలలు మరుగుదొడ్లు కట్టించడంతో పాటుగా పాఠశాలల్లో డిజిటల్ బోర్డులను మంత్రి శ్రీధర్ బాబు ప్రవేశపెట్టారని దాసరి శివ గుర్తు చేశాడు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్ శైలజ,చైర్మెన్ ఆడేపు చంద్రకళ, ఉపాధ్యాయుడు రాంకిషన్, పూజారి కోటగడ్డల శివ చందర్,గ్రామస్తులు బొంతల రమేష్,గోవిందుల కొమురయ్య,బాణాల వీరచారి,కట్టగోని పోచాలు, రుద్రవేణ మల్లేష్,ఇల్లందుల సంజీవ్,దాసరి శ్రీనివాస్, దుర్కి కొమురయ్య,జెట్టవేన రంజిత్,గుడేల్లి సురేష్,రేగళ్ల భరత్,కట్కూరి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి జూన్ 19.**గుండారం గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరం భాగస్వాములు కావాలని గ్రామ సర్పంచ్ జంగిలి పోచాలు అన్నారు. శుక్రవారం కమాన్ పూర్ మండలం గుండారం గ్రామసభ సమావేశం సర్పంచ్ జంగిలి పోచాలు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఇటీవలే గ్రామ అభివృద్ధికి ఐదు లక్షల రూపాయలు ఉపాధి హామీ పథకం కింద మంజూరయ్యాయని అట్టి ఐదు లక్షల రూపాయలను రోడ్డు వేసేందుకు తీర్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామంలో మిగిలిపోయిన పనులను చేసే బాధ్యత మనపై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంబి రాజేందర్,పంచాయతీ కార్యదర్శి బి ప్రసాద్,వార్డ్ మెంబర్లు బొడ్డు రవీందర్, గాదె లత,పిడుగు కవిత , వడ్లకొండ వసంత,గరిగంటి పద్మ,పిడుగు దామెర దేవయ్య,గరిగంటి కృష్ణ స్వామి,గ్రామ కార్యదర్శి బచ్చుల ప్రసాద్,కారోబార్ రాచకొండ భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులను కుటుంబ సభ్యులుగా భావించి సేవలందించాలి:


- పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జూన్ 19**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు వార్షిక తనిఖీలలో భాగంగా పెద్దపల్లి జోన్ మహిళా పోలీస్ స్టేషన్‌ను పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న డీసీపీకి స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రమేష్ బాబు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్‌తో పాటు వివిధ విభాగాలను పరిశీలించారు. రిసెప్షన్ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి, పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో వ్యవహరిస్తున్న తీరు, వారి ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడిని కుటుంబ సభ్యుడిగా భావించి ఆత్మీయంగా,మర్యాదపూర్వకంగా సేవలందించాలని సూచించారు. రిసెప్షన్ రికార్డులతో పాటు ఇతర స్టేషన్ రికార్డులను పరిశీలించి వాటి నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఫిర్యాదు నమోదు నుంచి చార్జ్‌షీట్ దాఖలు వరకు ప్రతి అంశాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఎప్పటికప్పుడు నవీకరించాలని ఆదేశించారు. నిర్ణీత గడువులోనే దర్యాప్తు పూర్తి చేసి నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరచాలని సూచించారు.మహిళలకు సంబంధించిన కేసుల దర్యాప్తు పురోగతిని సమీక్షించిన ఆయన, మహిళా బాధితులకు సత్వర న్యాయం జరిగేలా కేసుల విచారణను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారి సమస్యలను ఓపికగా విని, ఇరు కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి సమస్యలకు పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా కుటుంబ కలహాలకు సంబంధించిన కేసుల్లో భార్యాభర్తల మధ్య విభేదాలు ఉంటే, విడిపోవడం వల్ల కలిగే అనర్థాలను వారికి వివరించి, సర్దుకుపోయేలా అవగాహన కల్పించాలని తెలిపారు. చిన్న చిన్న సమస్యలకే విడిపోవాలని నిర్ణయించుకోకుండా పరస్పరం ఒకరినొకరు అర్థం చేసుకుంటే కుటుంబ జీవితం సాఫీగా సాగుతుందని పేర్కొన్నారు.ఈ తనిఖీలో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, ఇన్‌స్పెక్టర్ రమేష్ బాబు, మహిళా ఎస్ఐ రాజమణి తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లా సర్పంచుల సంఘం కన్వీనర్ గా కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి




తెలంగాణ పంచాయతీ సర్పంచ్‌ల సంఘం
తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్
నియామక పత్రము

**దేవరకొండ ప్రజావాణి ప్రతినిధి జూన్ 19**గుడిపల్లి గ్రామానికి చెందిన కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి గారిని తెలంగాణ పంచాయతీరాజ్ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చింపుల సత్యనారాయణ రెడ్డి గారు 25-05-2026 తారీకు సోమవారం రోజున తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ / తెలంగాణ సర్పంచ్ల సంఘం సర్వసభ్య సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని జిల్లాలకు జిల్లా సర్పంచ్ సంఘం అధ్యక్షులు, కార్య దర్శులు, కార్యవర్గం ఎన్నికల గురించి గుడిపల్లి గ్రామ సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి గారిని నల్లగొండ జిల్లా సర్పంచుల సంఘం కన్వీనర్ గా నియమించడం జరిగింది. ఇట్టి నియమకానికి సహకరించిన గౌరవ తెలంగాణ పంచాయతీ రాజ్ చాంబర్ అధ్యక్షులు చింపుల సత్యనారాయణ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటూ వారు నాపై పెట్టిన నమ్మకాన్ని నాకు అప్పచెప్పినటువంటి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తానని తెలియజేయడం జరిగింది.

# మున్సిపాలిటీ నిర్లక్ష్యమా..? డ్రైనేజీ సమస్యలతో సంగారెడ్డి ప్రజల అవస్థలు..!





**మన సమగ్ర ప్రజావాణి జూన్ 19 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి మున్సిపాలిటీలో డ్రైనేజీ సమస్య రోజు రోజుకూ తీవ్ర రూపం దాల్చుతూ ప్రజలకు తలనొప్పిగా మారింది. నగరంలోని పలు వార్డుల్లో మురుగునీటి పారుదల సక్రమంగా లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా 32వ వార్డులో గత 15 రోజులుగా డ్రైనేజీ సమస్య నెలకొన్నప్పటికీ, సంబంధిత మున్సిపల్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి స్పందన రాలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్య పరిష్కారానికి అధికారులు ముందుకు రాకపోవడంతో ఓ ఇంటి యజమాని ప్రైవేట్ జెట్ డ్రైనేజీ క్లీనింగ్ వాహనాన్ని ఏర్పాటు చేసుకొని సొంత ఖర్చులతో డ్రైనేజీని శుభ్రం చేయించుకున్నట్లు తెలిపారు.అదేవిధంగా సంగారెడ్డి బైపాస్ రోడ్డులోని అపోలోఫార్మసీ ప్రధాన కూడలి వద్ద డ్రైనేజీ మురుగునీరు రోడ్డుపైకి పొంగిపొర్లుతుండడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దుర్వాసనతో పాటు దోమల వ్యాప్తి పెరిగే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత దృష్ట్యా మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజల సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సాదిశీచి తక్షణమే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# దేశానికి రాహుల్ గాంధీ వంటి ధైర్యవంతమైన నాయకత్వం అవసరం:

- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి ,పెద్దపల్లి జూన్ 19:** ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడే నాయకత్వం దేశానికి అవసరమని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, దేశం ప్రస్తుతం అనేక ఆర్థిక, సామాజిక సవాళ్లను ఎదుర్కొంటోందన్నారు. నోట్ల రద్దు, జీఎస్‌టీ అమలు, రూపాయి విలువ పతనం, పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల వంటి ప్రజలకు సంబంధించిన కీలక అంశాలపై రాహుల్ గాంధీ నిరంతరం ప్రజల తరఫున గళం వినిపిస్తున్నారని పేర్కొన్నారు.భారత్ జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ దేశ ప్రజలతో ప్రత్యక్ష సంబంధాన్ని ఏర్పరచుకుని వారి విశ్వాసాన్ని సంపాదించారని అన్నారు. యువత న్యాయం, సమాన అవకాశాలు, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ఆయన నాయకత్వంపై ఆశలు పెట్టుకుందని తెలిపారు.ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి పారదర్శకత, రాజ్యాంగ విలువల పరిరక్షణ అత్యంత అవసరమని పేర్కొన్న ఎంపీ, రాజ్యసభ నామినేషన్ల వ్యవహారంలో పారదర్శకత లోపించిందని విమర్శించారు. అలాగే జాతీయ భద్రత, విదేశాంగ విధానాలకు సంబంధించిన ప్రశ్నలకు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో సరైన సమాధానాలు ఇవ్వడంలో విఫలమైందని ఆరోపించారు.దేశ గౌరవం, ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం నిరంతరం కొనసాగుతుందని గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యం కోసం, న్యాయం కోసం మా పోరాటం ఎప్పటికీ కొనసాగుతుంది” అని ఆయన అన్నారు.

# పాఠశాలకు వంద మీటర్ల లోపుషాపులు నడిపేవారిపై చట్టపరమైన చర్యలు షాపులపై పోలీసుల ఆకస్మిక తనిఖీలు

- కొన్ని చోట్ల పాన్ షాపులు బెల్ట్ షాపులు యథేచ్ఛగా నడుస్తున్నట్లు
- హుజురాబాద్ ఏసీపీ మాధవిప్రత్యక్ష పర్యవేక్షణలో జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ ఎస్సైపోలీసు బృందాలు









**జమ్మికుంటజూన్ 19 (ప్రజావాణి)**కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో శుక్రవారం నాడు పోలీసులు ఒక్కసారిగా తనిఖీలు చేపట్టడంతో స్థానికంగా కలకలం రేగింది కరీంనగర్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌస్ ఆలం జారీ చేసిన ప్రత్యేక ఉత్తర్వుల మేరకు హుజురాబాద్ ఏసీపీ మాధవిప్రత్యక్ష పర్యవేక్షణలో జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ ఎస్సైపోలీసు బృందాలు ఈ విస్తృత సోదాలు నిర్వహించాయి ముఖ్యంగా పట్టణంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల పరిసర ప్రాంతాలపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారుప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యాసంస్థలకు వంద మీటర్ల లోపు ఎలాంటి పొగాకు ఉత్పత్తులు మద్యం లేదా ఇతర నిషేధిత పదార్థాల విక్రయాలు జరపకూడదనే నియమం ఉన్నప్పటికీ కొన్ని చోట్ల పాన్ షాపులు బెల్ట్ షాపులు యథేచ్ఛగా నడుస్తున్నట్లు వచ్చిన సమాచారంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు.ఈ ఆకస్మిక తనిఖీల్లో భాగంగా పాఠశాలల సరిహద్దులకు వంద మీటర్ల లోపు ఉన్న ప్రతి పాన్ షాపును అనుమానాస్పదంగా ఉన్న బెల్ట్ షాపులను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు విద్యార్థుల భవిష్యత్తును పాడుచేసేలా వారిని తప్పుడు మార్గాల వైపు మళ్లించేలా పాఠశాలల చెంతనే ఇటువంటి వ్యాపారాలు నిర్వహించడంపై అధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారురాబోయే రోజుల్లో కూడా విద్యాసంస్థల పరిసరాల్లో ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని నిబంధనలను బేఖాతరు చేస్తూ చట్టవిరుద్ధంగా షాపులు నడిపేవారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పోలీస్ ఉన్నతాధికారులు గట్టిగా హెచ్చరించారు. వ్యాపారులు బాధ్యతా యుతంగా వ్యవహరించాలని విద్యార్థుల చదువుకు ఆరోగ్యానికి భంగం కలిగించేలా ప్రవర్తిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు

# లక్ష్మీపూర్ గ్రామంలో డ్రై డే నిర్వహణ

● దోమల నివారణపై గ్రామస్తులకు అవగాహన



**బెజ్జంకి,జూన్ 19 (ప్రజావాణి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని సర్పంచ్ ముక్కిస కవిత, రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో ఇంటింటికి వెళ్లి పరిసరాలను పరిశీలించి, నీరు నిల్వ ఉండే పాత్రలను గుర్తించి ఖాళీ చేయించారు. అలాగే దోమల వ్యాప్తికి కారణమయ్యే పిచ్చిమొక్కలను తొలగించాలని గ్రామస్తులకు సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని దోమల నుంచి రక్షణ కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నిల్వ నీరు లేకుండా చూడాలని, ఈగలు వాలిన లేదా పాచిపోయిన ఆహార పదార్థాలను వినియోగించరాదని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కిషన్, వార్డు సభ్యురాలు వనపర్తి పద్మ, అంగన్‌వాడీ టీచర్ వెంకటలక్ష్మి, సీహెచ్‌వోలు పద్మ, లావణ్య, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జోగిపేట్ నూతన ఎస్సై గిరి శ్రీకాంత్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఆబేద్



**మన సమగ్ర ప్రజావాణి జూన్ 19 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** అందోల్ మండలం జోగిపేట్ పోలీస్ స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై గిరి శ్రీకాంత్‌ను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహమ్మద్ ఆబేద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. జోగిపేట్ ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మరింత మెరుగైన పోలీసు సేవలు అందించాలని ఆకాంక్షించారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించే దిశగా ఎస్సై గిరి శ్రీకాంత్ పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్సై గిరి శ్రీకాంత్ మాట్లాడుతూ, ప్రజల సహకారంతో శాంతిభద్రతలను కాపాడేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరించి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.

# భక్తిశ్రద్ధలతో ఘనంగా మహాలక్ష్మి అమ్మవారి బోనాలు



**రాయికల్, జూన్ 19 (ప్రజావాణి):** రాయికల్ మండలంలోని చెర్లకొండాపూర్ గ్రామంలో శుక్రవారం మహాలక్ష్మి అమ్మవారి బోనాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామంలోని 5 కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. మహిళలు బోనాలు వండుకొని నెత్తిపై ఎత్తుకొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. డప్పు చప్పుళ్లు, పోతరాజుల విన్యాసాల మధ్య గ్రామ వీధుల గుండా మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలు మోస్తూ ఆధ్యాత్మిక శోభను సంతరించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి నవ్యను శాలువాతో ఘనంగా సత్కరించి సేవలకు అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి, పండుగలు ఘనంగా నిర్వహించేందుకు అందరి సహకారం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, 5 కుల సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో ఒకేరోజు ఐదు క్లిష్ట శస్త్రచికిత్సలు విజయవంతం

● సూపర్ డెంట్ శ్రీధర్



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జూన్ 19**పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో వైద్యులు మరోసారి తమ నైపుణ్యాన్ని చాటుతూ ఒకేరోజు ఐదు క్లిష్ట శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించారు. ధర్మారం మండలానికి చెందిన 30 ఏళ్ల మహిళ గత ఐదు నెలలుగా తీవ్రమైన రక్తస్రావం, కడుపునొప్పితో బాధపడుతూ కొద్ది రోజుల క్రితం జిల్లా ఆసుపత్రిని ఆశ్రయించారు. వైద్యులు నిర్వహించిన పరీక్షల్లో గర్భాశయం లోపలి భాగంలో పాలిప్ (పాలిప్ ) ఉన్నట్లు నిర్ధారించారు. దీంతో ఈరోజు ఎండోస్కోపిక్ విధానంలో పాలిక్టమీ (పాలి?పెక్టమీ ) శస్త్రచికిత్స నిర్వహించి పాలిప్‌ను విజయవంతంగా తొలగించారు. అలాగే వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన 45 ఏళ్ల వ్యక్తి తీవ్రమైన కడుపునొప్పితో ఆసుపత్రికి రాగా, పరీక్షల్లో పిత్తాశయంలో రాళ్లు (గాళ్ళబ్లేడ్డర్ స్టోన్స్ ) ఉన్నట్లు గుర్తించారు. అనంతరం శస్త్రచికిత్స నిపుణుల బృందం లాపరోస్కోపిక్ కోలెసిస్టెక్టమీ (లాపరోసాచొపిక్ చోలెకస్టక్టమీ ) ద్వారా పిత్తాశయాన్ని విజయవంతంగా తొలగించింది. పెద్దపల్లి జిల్లాకు చెందిన 23 ఏళ్ల మహిళ మొదటి కాన్పు సమయంలో గుండె పనితీరు బలహీనంగా ఉండటంతో ప్రాణాపాయ స్థితిలో జిల్లా ఆసుపత్రికి చేరుకున్నారు. అప్పటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ సూచనల మేరకు ఆమెకు సుమారు 15 రోజుల పాటు ప్రత్యేక చికిత్స అందించి ప్రాణాపాయం నుంచి కాపాడారు. అనంతరం రెండో గర్భధారణ సమయంలో క్రమం తప్పకుండా వైద్యుల పర్యవేక్షణలో ఉండడంతో పాటు అవసరమైన గుండె సంబంధిత పరీక్షలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఈరోజు వైద్య బృందం అత్యంత అప్రమత్తంగా శస్త్రచికిత్స నిర్వహించి రెండో కాన్పును విజయవంతంగా చేసింది. ప్రస్తుతం తల్లి, శిశువు ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారు. అదేవిధంగా, పెద్దపల్లి జిల్లాకు చెందిన 45 ఏళ్ల మహిళ తీవ్ర ఊబకాయం (సుమారు 95 కిలోల బరువు)తో పాటు గర్భాశయ సంబంధిత సమస్యతో ఆసుపత్రికి రాగా, వైద్యులు హిస్టరెక్టమీ (హైస్టెరెక్టమీ ) శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. మరోవైపు ధర్మారం మండలానికి చెందిన 85 ఏళ్ల వృద్ధ మహిళ ప్రమాదవశాత్తు పడిపోవడంతో ఎడమ తుంటి ఎముక విరిగి (ఫ్రాక్చర్ నెక్ అఫ్ ఫెమూరు ) జిల్లా ఆసుపత్రిలో చేరారు. ఆర్థోపెడిక్ వైద్యుల బృందం బైపోలార్ హెమి ఆర్థ్రోప్లాస్టీ (బైపీలర్ హేమీఅర్ధరోప్లేస్తుంటే ) శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. వృద్ధాప్యంలోనూ క్లిష్టమైన ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేయడంతో ఆమె తిరిగి నడిచే అవకాశం కలిగిందని వైద్యులు తెలిపారు. ఈ శస్త్రచికిత్సల్లో లాపరోస్కోపిక్ సర్జన్ డాక్టర్ అమర సింహా రెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ రాము, ఆర్థోపెడిక్ సర్జన్లు డాక్టర్ కుమార్ గౌడ్, డాక్టర్ మేఘన, డాక్టర్ వినయ్, గైనకాలజిస్టులు డాక్టర్ అనసూయ, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ రవళిక, అనస్థీషియా వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ భవాని పాల్గొన్నారు. ఒకేరోజు ఐదు క్లిష్ట శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందాన్ని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు.

# మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చందానగర్ బ్రాంచ్లో నువా డైమండ్ షో

● నువా డైమండ్ ఆభరణాల కలెక్షన్ను ఆవిష్కరించిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చందానగర్





**శేరిలింగంపల్లి,జూన్19(మన సమగ్ర ప్రజావాణి):**చందానగర్ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తన తాజా న్యాచురల్ డైమండ్ ఆభరణాల కలెక్షన్ 'నువా' ను ఆవిష్కరించింది. ప్రకృతిలో కనిపించే సున్నితమైన ఆకృతులు,నిర్మాణాలు మరియు అందమైన వివరాల నుంచి స్ఫూర్తి పొందిన ఈ కలెక్షన్,ప్రకృతి అద్భుతాలను ఆధునిక విలాసవంతమైన శైలితో మేళవించే ప్రత్యేక ప్రయత్నంగా రూపొందించబడింది. గీతలు,తేనెగూడు నమూనాలు,భూమి సహజంగా సృష్టించిన ఆకృతులు మరియు జీవంతో నిండిన ప్రకృతి డిజైన్ల వంటి తరచుగా మన దృష్టికి అందని సూక్ష్మ అంశాలను ఈ కలెక్షన్ సంబరంగా ప్రతిబింబిస్తుంది. 18 క్యారెట్ మరియు 14 క్యారెట్ బంగారంతో రూపొందించిన ఈ కలెక్షన్లో న్యాచురల్ డైమండ్స్ను రంగురంగుల రత్నాలు,సిరామిక్ కలర్ ఎనామెలింగ్ మరియు బహువర్ణ రోడియం ఫినిష్ లతో సమన్వయం చేసి మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. నిర్మాణ బలాన్ని,సున్నితమైన అందాన్ని సమతుల్యం చేసే ఈ ఆభరణాలు వివిధ సందర్భాలకు అనువుగా ఉండే ఆధునిక మరియు సొగసైన రూపాన్ని అందిస్తాయి. ప్రతి డిజైన్ ప్రకృతి ఆకృతుల వైవిధ్యాన్ని నైపుణ్యపూర్వకమైన హస్తకళ, ప్రవాహమయమైన రూపాలు మరియు సమకాలీన సౌందర్యంతో వ్యక్తపరుస్తుంది. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నువా కలెక్షన్ యొక్క ఈ కొత్త ఎడిషన్,న్యాచురల్ డైమండ్స్ ద్వారా ఆధునిక విలాసాన్ని సంబరంగా జరుపుకుంటూ, ప్రకృతి అత్యుత్తమ సృష్టులు మరియు ప్రపంచవ్యాప్త డిజైన్ ప్రభావాలను ప్రతిబింబిస్తుంది. ఈ కలెక్షన్కు బ్రాండ్ అంబాసిడర్గా ప్రముఖ నటి కరీనా కపూర్ ఖాన్ కొనసాగుతున్నారు. ఆమె సహజమైన సొగసు,ఆత్మవిశ్వాసం మరియు కాలాతీత ఆకర్షణ, వ్యక్తిత్వం,ఆధునిక స్త్రీత్వం మరియు శాశ్వత విలాసాన్ని వేడుక చేసుకునే ఈ కలెక్షన్ స్ఫూర్తిని అద్భుతంగా ప్రతిబింబిస్తాయి.

# ఎమ్మార్పీఎస్ గో టు విలేజ్ కార్యక్రమంలో బద్దిపల్లి గ్రామాన్ని సందర్శించి

● ఎంఎంఎస్ జిల్లా కో కన్వీనర్ బుద్ధుల వాణి మాదిగజిల్లా ఎంఎంఎస్ కన్వీనర్ దండు వరలక్ష్మీ మాదిగ





**జమ్మికుంట జూన్ 19 (ప్రజావాణి)**కొత్తపల్లె మండలంలోని మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం గో టు విలేజ్ కార్యక్రమంలో కొత్తపెల్లి మండలం అయిన బద్దిపల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామ విద్యార్థులతో మహిళలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది ఇట్టి సమావేశానికి ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా ఇన్చార్జిగామంద రాజు మాదిగ ముఖ్యఅతిథిగా విచ్చేసి కరీంనగర్ జిల్లా ఎంఎంఎస్ కన్వీనర్ దండు వరలక్ష్మీ మాదిగ కరీంనగర్ జిల్లా ఎంఎస్పి అధికార ప్రతినిధి దండు అంజయ్య మాదిగ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది ఇట్టి సమావేశానికి ఎంఎంఎస్ జిల్లా కో కన్వీనర్ బుద్ధుల వాణి మాదిగ మాట్లాడుతూ విద్యార్థులు ఎస్సీ వర్గీకరణను ఉపయోగించుకోవాలని విద్యార్థులు సదువుపై దృష్టిచుపాలని ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని జండా గద్దెనిర్మించుకొని ఘనంగా జరుపుకోవాలని ఇన్చార్జి మంద రాజు మాదిగ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడినారు ఇట్టి సమావేశానికి ఆరెల్లి శృతి తాండ్ర శ్రీజ తాండ్ర వర్షిత తాండ్ర చందన తాండ్ర తేజస్విని ఆరేపల్లి అలేఖ్య తాండ్ర లేక ఆరేపల్లి రాజేశ్వరి బంజారా కంటి అఖిల్ తాండ్ర విష్ణువర్ధన్ లంక హర్షవర్ధన్ తాండ్ర శేఖర్ తాండ్ర మహేష్ తాండ్ర వెంకటేష్ పాల్గొన్నారు ఇట్టి సమావేశంలో తాండ్ర శ్రీజ మాట్లాడుతూ వాళ్ల స్కూల్లో జరిగిన సంఘటనలు తెలియపరిచినాది జై మాదిగ జై మందకృష్ణ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# రానున్న ఎన్నికల్లో పలాస నుంచి ఎమ్మెల్యే గా "దువ్వాడ" పోటీ చేస్తే మద్దతు ఇచ్చేందుకు సిద్ధం..

■ దువ్వాడ శ్రీధర్ బాబా జన్మదిన వేడుకలుల్లో అభిమాన సంఘాలు వెల్లడి

■ పలాస జిల్లా ఉద్యమాన్ని నడిపిన ఘనత దువ్వాడ శ్రీధర్ కుంది..

■ జీడిపిక్కలకు రెండు పన్నులు వసూలు పై గళ మెత్తిన దువ్వాడ





**పలాస ప్రజావాణి ప్రతినిధి** పలాస నియోజక వర్గంలోనీ ప్రభుత్వ పాలనపై అలుపెరుగని పోరాటము చేస్తు అనతి కాలంలో అందరి అభిమానము చోటు చేసుకున్న దువ్వాడ శ్రీధర్ బాబు పై అభిమానులు పెరుగుతున్నారు. ఇందులో భాగంగా పలాస లో మద్యము అమ్మకాలు పై అధిక ధరలు వసూలు చేస్తున్నారని ప్రజా ఉద్యమాన్ని నడిపిన ఘనత దువ్వాడ శ్రీధర్ బాబు దక్కుతుంది. ఈమేరకు ఆయన పుట్టిన రోజుకు ఉద్దానం నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన అభిమానులు..పలాస జిల్లా సాధనకు ఉద్యమం ఉధృతం చేస్తామన్న శ్రీధర్,ఎన్నికల వాతావరణం తలపించిన దువ్వాడ నివాసం ప్రజల ఋణం తీర్చుకునే కార్యాచరణ చేపడతానని వెల్లడి చేస్తానని అన్నారు.. ప్రముఖ సామాజిక వేత్త, వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు, పలాస జిల్లా సాధన కమిటీ కన్వీనర్ దువ్వాడ శ్రీధర్ బాబా పుట్టినరోజు వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి. పలాసలోని దువ్వాడ శ్రీధర్ నివాసంలో పలాస, టెక్కలి, ఇచ్ఛాపురం నియోజకవర్గాల నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన అభిమానుల సమక్షంలో ఉత్సాహభరిత వాతావరణంలో ఎంతో అట్టహాసంగా పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ఈ ఏడాది పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఉండాలని ఆయన నిర్ణయించుకున్నప్పటికీ, సమీప అనుచరులైన కూన హేమచలం, దువ్వాడ నవీన్ చౌదరి నేతృత్వంలో తొలుత శివాజీ నగర్‌లోని షిరిడి సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ ప్రజా సంఘాల నేతలు, వైఎస్ఆర్సీపీ శ్రేణులు, అభిమానులు, యువత నడుమ దువ్వాడ శ్రీధర్ కేక్ కటింగ్ చేశారు. ఉదయం 7 గంటల నుంచి రాత్రి వరకు వేలాదిమంది దువ్వాడ శ్రీధర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపేందుకు పోటీపడ్డారు. ఈ సందర్భంగా చక్కటి విందు భోజనాన్ని వేలాదిమంది ఆరగించారు. దువ్వాడ శ్రీధర్ పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఆయన నివాసం వద్ద చేరుకున్న ప్రజానీకంతో పండగ వాతావరణం కనిపించింది. ఎన్నికల్లో పోటీ చేసే ప్రధాన అభ్యర్థి తరహాలో 'దువ్వాడ నాయకత్వం వర్ధిల్లాలి' అంటూ పెద్ద ఎత్తున యువత నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలు ప్రజా సంఘాల నేతలు మాట్లాడుతూ, మూడు దశాబ్దాల పాటు పలాస నియోజకవర్గ ప్రజలతో మమేకమవుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ఉద్యమిస్తున్న దువ్వాడ శ్రీధర్ బాబా నాయకత్వం పలాస ప్రజలకు చాలా అవసరమని అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పలాస నియోజకవర్గం నుంచి దువ్వాడ శ్రీధర్ పోటీ చేస్తే రాజకీయాలకు అతీతంగా స్వచ్ఛందంగా మద్దతు ఇస్తామని వారంతా స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో దువ్వాడ శ్రీధర్ మాట్లాడుతూ, తమ కుటుంబంపై ఉద్దానం ప్రాంత ప్రజలు ఎంత భారీ స్థాయిలో అభిమానం చూపినందుకు వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని, వారి ఋణం తీర్చుకోవడానికి తగిన కార్యాచరణ చేపడతానని ఆయన స్పష్టం చేశారు. ప్రధానంగా పలాస జిల్లా సాధన కోసం భవిష్యత్తులో పోరాట ఉద్యమం ఉధృతం చేస్తామని, అందుకు కలిసొచ్చే అభ్యుదయ శక్తులతో ముందుకు సాగుతామని ఆయన తెలిపారు. దువ్వాడ శ్రీధర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపేందుకు పలాస పట్టణంలోని పలువురు ప్రముఖ వాణిజ్య, వ్యాపారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు, ఇతర పలు ప్రజా సంఘాల నుంచి వేలాదిమంది తరలివచ్చారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎంపీ చామల...

● ప్రజాస్వామ్యం నిలబడాలంటే రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావాలి..




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 19**లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా గాంధీ భవన్ లో జరిగిన జాబ్ మేళా , రక్తదాన శిబిరం కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి , భువనగిరి కాంగ్రెస్ నాయకులు పోత్నాక్ ప్రమోద్ కుమార్ , రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన గాంధీ కుటుంబం నుండి వచ్చిన రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా పాద యాత్ర చేసి రైతులు , కార్మికులు , నిరు ద్యోగుల యువతను కలుస్తూ వారికి అండగా ఉంటున్నారని తెలిపారు. పార్లమెంట్లో ప్రజా సమస్యల పై పోరాడుతూ ప్రజా గొంతుకగా నిలుస్తున్నారని తెలిపారు. ప్రత్యేకంగా విద్యార్థులు , నిరుద్యోగుల తరపున పోరాడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు. నీట్ ప్రశ్న పత్రం లేకేజి వలన ఎంతో మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటే వారికి అండగా నిలుస్తూ విద్యార్థుల తరపున గళం ఎత్తిన నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి కో ఆర్డినేటర్ పోత్నాక్ ప్రమోద్ కుమార్ , కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అతహర్ , పాడిగేల ప్రదీప్ , పిట్టల బాల్ రాజ్ , దారిపల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కోనరావుపేటలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు



**వేములవాడ టౌన్ జూన్ 19 (ప్రజావాణి)** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, మాజీ ఏఐసీసీ అధ్యక్షులు, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటం నుండి నేటి వరకు భారతదేశ అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం, పేదల సంక్షేమం కోసం నెహ్రూ–గాంధీ కుటుంబం అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.దేశ నిర్మాణంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, శ్రీమతి ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, శ్రీమతి సోనియా గాంధీ గార్లు చేసిన సేవలను స్మరించుకుంటూ, ఆ కుటుంబ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తున్న నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు.ప్రస్తుతం దేశంలో ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతులు, కార్మికులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం ప్రజల తరఫున పోరాడుతున్న నాయకుడు రాహుల్ గాంధీ గారేనని అన్నారు.దేశ ప్రజల హక్కుల కోసం ఆయన చేస్తున్న పోరాటం ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి, రాహుల్ గాంధీ గారిని భారత ప్రధానమంత్రిగా చూడడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధి, సామాజిక న్యాయం, లౌకిక విలువల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చేపూరి గంగాధర్, మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు గొట్టె రుక్మిణి కోనరావుపేట గ్రామ సర్పంచ్ కాశీరాం, వివిధ గ్రామాల సర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మండల స్థాయి నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ప్రజల గొంతుకగా నిలుస్తున్న రాహుల్ గాంధీ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయన నాయకత్వంలో దేశంలో ప్రజాస్వామ్య, లౌకిక, సంక్షేమ విలువలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షిస్తున్నాము" అని నాయకులు పేర్కొన్నారు.

# నేడే రెండవ జాతీయ లోక్ అదాలత్...

- రాజీ కుదుర్చుకోవడానికి చక్కటి అవకాశం.
- యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ. జయరాజు.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 19** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు , జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు , సంస్థ కార్యదర్శి వి. మాధవి లత రెండవ జాతీయ లోక్ అదాలత్ 20వ తేదీన నిర్వహిస్తున్న సందర్భంగా పత్రికా ప్రకటన జారీ చేస్తూ ఈ సంవత్సరంలో రెండవ జాతీయ లోక్ అదాలత్ శనివారం 20వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల పరిధిలలో నిర్వహిస్తున్నట్లు ఇప్పటికే కక్షిదారుల సౌకర్యార్థం ప్రి సిట్టింగ్ ల ద్వారా కేసులును పరిష్క రిస్తున్నట్లు తెలిపారు. రేపటి ఈ జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు అందరూ సద్వినియోగం చేసు కోవాలని కోరారు. ఈ లోక్ అదాలత్ లో రాజీ పడదగు అన్ని క్రిమినల్ కేసులు , సివిల్ దావాలు , ఎక్సైజ్ కేసులు , బ్యాంకు బకాయిలు , టెలిఫోన్ బకాయిలు , ట్రాఫిక్ చాలన కేసులు , ఫైనాన్స్ కంపనీల లావాదేవీలు పెండింగులో ఉన్నవి లేదా ప్రి లిటిగేషన్ కేసుల ద్వారా పరిష్కరించ బడునని తెలిపారు.

# పుల్కల్ సొసైటీలో ఇస్తాదిరాజ్యం

- రైతులకు వచ్చిన ఎరువులన పక్కదో పట్టించిన సొసైటీ సిబ్బంది
- ఇట్టి సొసైటీలను ప్రభుత్వం ఎందుకు ఏర్పాటు చేశారు
- రైతుల పట్ల సొసైటీని ఎందుకు ఏర్పాటు చేశారు
- సామాన్య రైతులకు తక్కువ ధరలకే పలు రకాల విత్తనాలు అందుబాటులో ఉంటాయని పుల్కల్ గ్రామ రైతులు ఎదురుచూస్తున్నారు
- కానీ అట్టి సబ్సిడీ విత్తనాలను

సబ్సిడీ ద్వారా గ్రామ రైతులను ఏమాత్రం ఒక్క రైతుకు కూడా సబ్సిడీ విత్తనాలు ఫర్టిలైజర్ అందించిన పాపాన పోలేదని పలువురు ఆరోపిస్తున్నారు గ్రామ రైతులకు సబ్సిడీ విత్తనాలు ఫర్టిలైజర్ ఈయకుండా అట్టి సొసైటీ చైర్మన్ మరియు సీఈఓ నాగయ్య అవినీతికి పాల్పడి ప్రజలకు రైతులకు సరఫరా చేయకుండా వారి ఇష్టానుసారంగా వ్యవహరించడం ఎంతవరకు సమయసమని గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సరఫరా చేసే పట్టి లైజర్లను తమ గ్రామంలో ఉన్న ఏ ఒక్క రైతుకు ఇవ్వకుండా కేవలం సహకార సంఘం చైర్మన్ మరియు కార్యదర్శి కుమ్మక్కై అట్టి ఫర్టిలైజర్ ను తమ స్వార్థ ప్రజల కోసం తీసుకపోవడం ఎంతవరకు సమంజసం అని రైతులు తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నారు పరిస్థితి ఇలాగే ఉంటే రాబోయే రోజుల్లో పుల్కల్ గ్రామ రైతులకు విత్తనాలు పురుగుమందులు ఫర్టిలైజర్ ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే తమకు అందుతాయి అన్న ఉద్దేశంతో రైతులు ఎదురుచూస్తున్నారు అయినప్పటికీ ఇట్టి సొసైటీలో ఏకాదిపత్యం నడిపించేది సహకార సంఘం చైర్మన్ మరియు అట్టి సహకార సంఘం కార్యదర్శి వీరు ఇద్దరూ కలిసి అమాయక రైతులతో జలగడం ఆడం ఇంతవరకు సమంజసమని పుల్కల్ సొసైటీలో ప క్కదోవ పట్టిన ఫర్టిలైజర్ బ్యాగులు

-:పుల్కల్ సొసైటీలో తీవ్ర అవినీతి

-: రైతుల నోట్లో మట్టి కొట్టిన వైనం

-: సొసైటీ చైర్మన్. అనంత రావు కులకర్ణి. కార్యదర్శి నాగయ్య ఇష్టారాజ్యం

-: తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు

-: వీరిపై చర్యలు తీసుకునేది ఎవరని రైతులు కోరుతున్నారు

ఏమి ఎడల రైతులమంతా ఏకమై మండల వ్యవసాయ అధికారి కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని వారు హెచ్చరిస్తున్నారు

కావున ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు స్పందించి పులుకుల్లో జరిగిన అవినీతికి వెంటనే ప్రత్యమార్గం వెంకీ రైతులను ఆదుకోవాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**వేములవాడ టౌన్ జూన్ 19, ప్రజావాణి ):**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూము మధు ఆధ్వర్యంలో,ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనన్న తో, ఎఐసిసి అగ్రనేత భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తూము మధు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలను లెక్క చేయని కుటుంబం రాహుల్ గాంధీ దేనని అన్నారు. భవిష్యత్తులో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడం కోసం అహర్నిశలు తమ వంతుగా పనిచేస్తామని తెలిపారు. రాహుల్ గాంధీ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి దేశానికి మరెన్నో సేవలు అందించాలని ఆకాంక్షించారు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అశీసులు రాహుల్ గాంధీ కి ఉండాలని కోరుకుంటూ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు మునిసిపల్ చేర్మెన్ వైస్ చేర్మెన్ కౌన్సిలర్లు కోఆపషన్ సభ్యులు పట్టణ కాంగ్రెస్ నాయకులు, పట్టణ కాంగ్రెస్ అన్ని అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యవర్గాలు, పట్టణ కాంగ్రెస్ వార్డు ఇన్చార్జిలు, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్స్, వివిధ హోదాలో ఉన్న అన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మార్కెట్ కమిటీ పాలకవర్గం మరియు , పట్టణ మహిళా కాంగ్రెస్ కార్యవర్గం, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేట్ పాఠశాలల్లో భారీగా ఫీజుల దోపిడి జరుగుతుంది.?..

- పుస్తకాల అమ్మకాల్లో అవినీతి నీ నియంత్రించడంలో విద్యాశాఖ మంత్రి విఫలం.
- ఆగ్రహము వ్యక్తము చేసిన పి డి ఎస్ యు విజృంభణ.







**పలాస ప్రజావాణి ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్లో ఉన్న ప్రైవేట్– కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీ అరికట్టడంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విఫలమయ్యారని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (విజృంభణ) రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్ విమర్శించారు. శుక్రవారం నాడు కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం రామవరం గ్రామపంచాయతీ రంగవల్లి నగర్ ఆఫీసులో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధనార్జనే ధ్యేయంగా రాష్ట్రంలోని కొన్ని ప్రైవేట్–కార్పొరేట్ విద్యా సంస్థలు ఫీజుల రూపంలో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి దోసుకుంటున్నారని ఆయన తెలిపారు..మరొక ప్రక్క ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే పాఠశాలను నడుపుతూ విపరీతమైన ఫీజులు వసూలు చేస్తున్నారని, అలాంటి విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవడంలో విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ యాజమాన్యాలు ఇచ్చే మామూళ్ల మత్తులో మునిగిపోతున్నారని ఆయన విమర్శించారు. అలాగే ప్రైవేట్ విద్యా సంస్థల్లో 2 నుంచి 3 వేల రూపాయలు ఉండే పుస్తకాలు 8 నుంచి 10 వేల రూపాయలకు అమ్మి వ్యాపారం చేస్తూ ప్రజల కష్టాన్ని దోచుకుంటున్నారని, అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ప్రైవేటు విద్యాసంస్థల్లో వ్యాపారం మితిమీరిపోతుందని ఆయన అన్నారు .ఒక ప్రక్క విద్యా హక్కు చట్టాన్ని పటిష్టపరుస్తున్నామని చెప్పుకుంటూ పోతున్న ప్రభుత్వం ఇలాంటివి నియంత్రించడంలో విఫలమైందని ఆయన తెలిపారు .మరొక ప్రక్క నిత్యవసర అత్యవసర ధరలు పెరిగిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి సమయంలో ఫీజులు రూపంలో ప్రజల్ని దోసుకుంటుంటే వారిపై చర్యలు తీసుకోకుండా చూచి చూడనట్టు వ్యవహరించడం సరైన వ్యవహారం కాదని విమర్శించారుతక్షణమే ఫీజుల రూపంలో మరియు పుస్తకాల విషయంలో వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ - కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల మా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో డాన్ శ్రీను, వెంకట్, శ్రావణి, దేవి పాల్గొన్నారు

# కాంగ్రెస్ గూటికి వేములవాడ చేనేత నూతన పాలకవర్గం..

- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో చేరిక



**వేములవాడ టౌన్,జూన్ 19 (ప్రజావాణి)**వేములవాడ పట్టణంలో ఇటీవల జరిగిన చేనేత పారిశ్రామిక సహకార సంఘ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన పాలకవర్గం శు క్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరింది. సంఘ అధ్యక్షులు నాగుల సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు తాటికొండ రాజయ్య, కార్యదర్శి పారవెల్లి రాజేశం, కోశాధికారి రాపెల్లి దేవదాసుతో పాటు కార్యవర్గ సభ్యులు మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఘనంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా నూతన పాలకవర్గం మాట్లాడుతూ, చేనేత రంగ అభివృద్ధి, నేతన్నల సంక్షేమం, వేములవాడ ప్రాంత ప్రగతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై విశ్వాసం వ్యక్తం చేస్తూ పార్టీకి తమ పూర్తి మద్దతు ప్రకటించింది.విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం, ఉపాధి అవకాశాల పెంపు, సంక్షేమ పథకాల సమర్థ అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. చేనేత రంగానికి మరింత ప్రోత్సాహం అందించేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

# విద్యా ప్రమాణాల పెంపులో రాష్ట్రంలో అగ్రగామిగా నిలిచిన పెద్దపల్లి జిల్లాకు రాష్ట్ర స్థాయి గుర్తింపు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు విశిష్ట సన్మానం





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 19:**విద్యా ప్రమాణాల పెంపులో పెద్దపల్లి జిల్లాను రాష్ట్రంలో అగ్రగామిగా నిలిపినందుకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో పాటు జిల్లా విద్యాశాఖకు రాష్ట్ర స్థాయిలో విశిష్ట గుర్తింపు లభించింది.ఈ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్.బి. స్టేడియంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను సన్మానించి ప్రశంసాపత్రాన్ని అందజేశారు.విద్యా రంగంలో నాణ్యతాభివృద్ధి, విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదల, పాఠశాలల సమర్థ నిర్వహణ, విద్యా సంస్కరణల అమలులో పెద్దపల్లి జిల్లాను రాష్ట్రంలో ముందంజలో నిలిపినందుకు ఈ గౌరవం దక్కింది. వేలాది మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, సిబ్బంది సమక్షంలో సత్కార కార్యక్రమం ఘనంగా జరిగింది.జిల్లా విద్యా వ్యవస్థ అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన జిల్లా విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యా రంగ భాగస్వాములు, సిబ్బందిని జిల్లా యంత్రాంగం అభినందించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, జిల్లా విద్యా రంగ అభివృద్ధికి అందరూ సమష్టిగా కృషి చేయడం వల్లే ఈ రాష్ట్ర స్థాయి గౌరవం సాధ్యమైందన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చురు

# మహాలక్ష్మి పథకాన్ని వెంటనే అమలు చేయాలి

- ఐదో వార్డ్ సభ్యుడు బాద నరేష్ డిమాండ్



**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు ఐనా అర్హులైన మహిళలందరికీ మహాలక్ష్మి పథకం ద్వారా 2500 చొప్పున ఆర్థిక సహాయం ఇప్పటి ఖవరకు ఇవ్వకపోవడం సిగ్గుచేటని అన్నారు. చికోడు గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన మహాలక్ష్మి పథకం ద్వారా అర్హులైన మహిళలకు నెలకు 2,500 ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ ఇప్పటివరకు అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో నేడు చికోడు గ్రామంలో ఐదో వార్డ్ మెంబర్ బాద నరేష్ ఆధ్వర్యంలో గ్రామ మహిళల సమక్షంలో గ్రామ పంచాయతీ కార్యదర్శికి మహాలక్ష్మి పథకాన్ని వెంటనే అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా బాద నరేష్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన మహిళలందరికీ నెలకు 2,500 చొప్పున మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్థిక సహాయం వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. మహిళల సంక్షేమం కోసం ప్రకటించిన ఈ పథకాన్ని ఆలస్యం చేయకుండా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీ సరిత, రాజవ్వ, ఎల్లవ్వ, కనకవ్వ, కొప్పు లక్ష్మి, లత, భూమవ్వ, బైటి లక్ష్మి, గొట్టిగల్లు ఎల్లవ్వ, దేవలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీఓ ను కలిసిన ఉద్యమ కారులు



**పరకాల జూన్ 19(ప్రజావాణి):** నూతనంగా పదవి బాధ్యతలు తీసుకున్న పరకాల ఆర్డిఓ డి ఎస్ వెంకన్న ను ఉద్యమకారుల జిల్లా అధ్యక్షుడు పొడిశెట్టి గణేష్, ఉద్యమకారుల రాష్ట్ర కార్యదర్శి గజ్జి శంకర్ మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్ప గుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. తర్వాత ఉద్యమ కారుల సమస్యలు ఉద్యమ కారులకు ఇచ్చే 25 వేల పెన్షన్ గౌరవ వేతనం,250 గజాల ఇంటి స్థలం సమస్య లను ఆర్డిఓ వివరించారు.తమ సమస్యలు సానుకూలంగా స్పందించి అమలు చేస్తారని తెలిపారు. వీరి ఉద్యమకారులు జిల్లా వైస్ ప్రెసిడెంట్ పల్లెబోయి సారయ్య, దర్శనం, రవీంద్ర చారి, తల్లి దివ్యాంగుల సేవాసమితి మండల అధ్యక్షుడు ఎర్ర తిరుపతి రెడ్డి వెంట ఉద్యమ కారులు, నాయకులు పాల్గొన్నారు.

మన సమగ్ర ప్రజావాణి
తెలుగు డైలీ



# మాదిగలు ప్రభుత్వ వర్గీకరణ ఫలాలు అందిపుచుకోవాలి

● గద్దరాశి భగవంతం మాదిగ



**వీర్నపల్లి జూన్ 19 మన సమగ్ర ప్రజావాణి:** మండలం కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి గద్దరాశి భగవంతం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది గౌరవ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ పుట్ట రవన్న మాదిగ నాయకత్వంలో చలో గో టు విలేజ్ ఎమ్మార్పీఎస్ సాధించిన వర్గీకరణ ఫలాలను ప్రతి మాదిగ బిడ్డ సద్వినియోగం చేసుకోవాలని కానాపురం లక్ష్మణ్ మాదిగ పిలుపునివ్వడం జరిగిందిఅత్యధిక జనాభా ఉన్న మాదిగలు అన్ని రంగాల్లో ప్రథమ స్థాయికి చేరుకోని వర్గీకరణ ఫలాలను అందుకోవాలని చదువుకున్న యువకులకు యువతకు విజ్ఞప్తి చేశారు జులై 7 వ తేదీన ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ జెండా పండుగను ఘనంగా పల్లె పల్లెన జరుపుకోవాలని పిలుపునిచ్చారు తరతరాలుగా విద్యా,సామాజిక, సంస్కృతిక ఆర్థిక రంగాల్లో తీవ్రంగా వెనుకబటు స్థానానికి గురి అయిన మాదిగ ప్రజలు విజ్ఞానం నైపుణ్యం సృజనాత్మకతలను ఆయుధాలుగా చేసుకొని అన్ని రంగాల్లో ఎదగడానికి నడుం బిగించాలని ఖానాపురం లక్ష్మణ్ మాదిగ అన్నారు రాజన్న సిరిసిల్ల జిల్లాలో అన్ని మండలాల్లో నూతన మండల కమిటీలను గ్రామ కమిటీలను వేసుకొని ఈ నెల 29 న జిల్లా కేంద్రంలో జిల్లా కమిటీ వేయడం జరుగుతొందాని ప్రతి ఒక్కరూ మన మాదిగ జాతి కొరకు పనిచేయుటకు ముందుకు రావాలని పిలుపునివ్వడం జరుగితుంది కార్యక్రమంలో గద్దరాశి భగవంతం మాదిగ,మల్లారం చంద్రయ్య మాదిగ,రాజయ్య మాదిగ, మల్లారం భగవంతం మాదిగ తదితరులు పాల్గొన్నారు

# బంధన్ బ్యాంక్ బీమాతో భరోసా



● బ్రాంచ్ మేనేజర్ బానోతు నరేష్

**పరకాల జూన్ 19 (ప్రజా వాణి ):** బంధన్ బ్యాంక్ ప్రమాద బీమా పాలసీదారుల కుటుంబాలకు భరోసానిస్తున్నదని ఆ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ బానోతు నరేష్ పేర్కొన్నారు.పరకాల పట్టణానికి చెందిన కూరగాయల వ్యాపారి పిల్లమర్రి సత్యవతి బంధన్ బ్యాంక్ లోలోన్ తీసుకున్నారు. అయితే ఆమె దురదృష్టవశాత్తు ఆమె భర్త పిల్లమర్రి రవి గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు మరణించారు. లోన్ సమయంలో బ్యాంకు మేనేజర్ బీమా సౌకర్యం కల్పించడంతో ఆ బీమా కింద లభించిన రూ.1,00,000 మొత్తాన్ని శుక్రవారం పరకాల బంధన్ బ్యాంక్ మేనేజర్ బానోతు నరేష్ ఆమెకు అందజేశారు.ఈ సందర్భంగా మేనేజర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ, బంధన్ బ్యాంక్‌లో లోన్ తీసుకునే ప్రతి ఒక్కరికి బీమా సౌకర్యం తప్పనిసరిగా ఉండాలని సూచించారు. అలాగే సిబిల్ స్కోర్ ప్రాముఖ్యతను వివరించారు. ఎఫ్ డి, ఆర్డీ సేవలతో పాటు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏజెంటు రుద్రరాపు అఖిల్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ ఎమ్మెల్యే మాట్లాడే తీరు ఇదేనా?

● బిఆర్ఎస్ నాయకుడు కొక్కిరాల రాకేష్ రావు



**పరకాల జూన్ 19 (ప్రజా వాణి ):** రాజకీయాల్లో 40 ఏళ్ల సీనియారిటీ ఉందని చెప్పుకునే ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.. మహిళలకు మేలు జరుగుతుంటే కడుపు మంటతో మాట్లాడటం ఆయన సంస్కారానికి నిదర్శనమని బిఆర్ఎస్ నాయకుడు కొక్కిరాల రాకేష్ రావు అన్నారు.వరంగల్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలపై రేవూరి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా రాకేష్ రావు మాట్లాడుతూ 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న ఒక సీనియర్ నాయకుడు ఇలానేనా మాట్లాడేది అని రాకేష్ రావు ప్రశ్నించారు. సీనియారిటీ కేవలం మాటలకేనా, చేతల్లో లేదా అని నిలదీశారు.మహిళలు ఆర్థికంగా ఎదిగి, తమ సొంత కాళ్లపై తాము నిలబడాలనే గొప్ప సంకల్పంతో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారని.పోచంపల్లి ఫౌండేషన్ ద్వారా మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ ఇవ్వడమే కాకుండా, వారికి ఉచితంగా కుట్టు మిషన్లను కూడా అందిస్తూ వారి బ్రతుకు తెరువుకు మార్గం చూపుతున్నారని తెలిపారు.తాము అధికారంలో, ప్రభుత్వంలో ఉండి కూడా మహిళలకు ఇలాంటి మేలు చేయలేని రేవూరి ప్రకాష్ రెడ్డి.. పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి స్వచ్ఛందంగా చేస్తుంటే చూసి తట్టుకోలేక కడుపు మంటతో మాట్లాడుతున్నారని,ప్రజల్లో పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే రేవూరి ఇలాంటి చౌకబారు విమర్శలు చేస్తున్నారని, ఇకనైనా బురదజల్లడం మాని మహిళల అభ్యున్నతికి ఏం చేయాలో ఆలోచించాలని రాకేష్ రావు హితవు పలికారు.

# దేశం కోసం పాటుపడుతున్న ప్రధాని మోదీ

● బిజెపి మాజీ పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి



**పరకాల జూన్ 19 (ప్రజా వాణి ):** దేశంకోసం, ధర్మంకోసం పాటుపడుతున్న మహానేత దేశ ప్రధాని నరేంద్ర మోదీ అని బిజెపి మాజీ పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఒక ప్రకటనలో అన్నారు.దేశ ప్రధాని మోదీ దేశం కోసం ధర్మం కోసం దేశ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. దేశాన్ని అభివృద్ధి బాటలో నడుపుతున్నారని రానున్న రోజుల్లో దేశం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందే విధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకుంటున్నటువంటి నిర్ణయాలే దేశాభివృద్ధికి అభివృద్ధికి నిదర్శనం కానున్నాయని తెలిపారు. దేశం అభివృద్ధి పథంలో నడవాలంటే సమర్థవంతమైన నాయకుడు అవసరమని, ఆ నాయకుడు నరేంద్రమోదీ మన దేశ ప్రధాని కావడం ప్రజా అదృష్టమని పేర్కొన్నారు. దేశాభివృద్ధికై పీఎం మోదీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు రోడ్డు రవాణా వ్యవస్థ అభివృద్ధి, నూతనంగా రైల్వే లైన్లు ఏర్పాటు,ప్రధాన మంత్రి స్కీమ్స్ బేటి బచావో బేటి పడావో, గరీబ్ కళ్యాణ్ యోజన, సుకన్య సమృద్ధి యోజన పథకం, సడక్ సమృద్ధి యోజన, మత్స్య సంపద యోజన పథకం విశ్వకర్మ యోజన పథకం వంటి అనేక రకాల కార్యక్రమాలు దేశాభివృద్ధికి దోహదపడుతున్నాయని తెలిపారు.

# మున్సిపల్ కార్మికుల డిమాండ్ ల కోసం రిలే నిరాహార దీక్షకు సంఘీభావంగా తెలిపిన

● బీఎస్పీ హుజురాబాద్ అసెంబ్లీ నాయకులు
● మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి





**జమ్మికుంట జూన్ 19 ( ప్రజావాణి)** గత రెండు రోజులుగా రాష్ట్రం వ్యాప్తంగా చేపడుతున్న మున్సిపల్ కార్మికుల డిమాండ్ ల కోసం రిలే నిరాహార దీక్షకు సంఘీభావంగా బీఎస్పీ హుజురాబాద్ అసెంబ్లీ నాయకులు దీక్షలో పాల్గొన్నారుఈ సందర్భంగా బీఎస్పీ హుజూరాబాద్ అసెంబ్లీ ఇంచార్జీ డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్ లు 16 , 600 రూపాయలు ఉన్న నెల సరి జీతాన్ని కనీసం 26, 000 రూపాయలకు పెంచాలని, ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలికార్మికులు ఎవరైనా దురదృష్టవశాత్తు మరణిచేస్తే దహన సంస్కారాలకు 30 వేల రూపాయలు ఇవ్వాలని మున్సిపల్ ప్రతి కార్మికునికి డబుల్ బెడ్ రూం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని, సానిటరీ కార్మికులకు రక్షణ వస్తువులు ఇవ్వాలనికార్మికులకు 8 గంటలు మాత్రమే పని కుదించాలని డిమాండ్ చేశారువారి డిమాండ్లను నెరవేర్చని ఎడల బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని డిమాండ్ చేస్తారుఈ కార్యక్రమంలో బీఎస్పీ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే ఎంపీ కంటెస్టెంట్ అభ్యర్థి మారపల్లి మొగిలయ్యహుజురాబాద్ నియోజకవర్గ కార్యదర్శి గరిగే చంద్రయ్య విశ్రాంతి ఉపాధ్యాయులు జమ్మికుంట టౌన్ అధ్యక్షులు కోరే రంజిత్ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు మొలుగూరి శ్రీనివాస్ హుజూరాబాద్ నియోజక వర్గ మీడియా సోషల్ మీడియా ఇంచార్జీ మంద జగన్ తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి దిశ నిర్దేశం రాహుల్ గాంధీ

● పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**పరకాల జూన్ 19( ప్రజా వాణి ):** దేశానికి దిశా నిర్దేశం రాహుల్ గాంధీ అని, రాహుల్ గాంధీ లాంటి నేతను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు.దేశ ప్రజల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు మరింత బలంగా, అభివృద్ధి దిశగా సాగాలంటే రాహుల్ గాంధీ వంటి నాయకత్వం అవసరమని అన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ మాట్లాడుతూ, దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించే దూరదృష్టి, ప్రజల పట్ల అంకితభావం కలిగిన నాయకుడు రాహుల్ గాంధీ అని పేర్కొన్నారు.దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చగల నాయకత్వం ఆయనదేనని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేములపల్లి పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ...





**ప్రజావాణి వేములపల్లి జూన్ 19:** నల్గొండ జిల్లా వేములపల్లి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ వార్షిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించి, రికార్డుల నిర్వహణ, కేసుల దర్యాప్తు పురోగతి, సిబ్బంది పనితీరు తదితర అంశాలను సమీక్షించారు.తనిఖీలో భాగంగా స్టేషన్‌లో నిర్వహిస్తున్న ఎఫ్ఐఆర్ రిజిస్టర్లు, కేసు డైరీలు, బీట్లు, వారెంట్లు, పెండింగ్ కేసులు, కమ్యూనిటీ పోలీసింగ్ రికార్డులు తదితర పత్రాలను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు న్యాయం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల నమోదైన రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, ఇతర నేరాల వివరాలను సమీక్షించి, వాటి నివారణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. జాతీయ, రాష్ట్ర రహదారులపై ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, అవగాహన కార్యక్రమాలు, ప్రమాదకర ప్రాంతాల గుర్తింపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.గ్రామాలు, ప్రధాన కూడళ్లు, వ్యాపార సముదాయాలు, దేవాలయాలు మరియు ప్రజా రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటును మరింత విస్తరించాలని సూచించారు. సీసీ కెమెరాలు నేరాల నియంత్రణతో పాటు నేరస్తులను గుర్తించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.దొంగతనాల నివారణకు రాత్రి వేళల్లో నైట్ బీట్లు, వాహన తనిఖీలు, అనుమానిత వ్యక్తులపై నిఘా చర్యలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. గ్రామాల్లో బీట్ అధికారులు ప్రజలతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ స్థానిక సమస్యలను తెలుసుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా, పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వలు మరియు తరలింపు, పేకాట, గుట్కా మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, సమాచారం సేకరణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు.అలాగే మహిళల భద్రత,సైబర్ నేరాల నివారణ,యువతలో అవగాహన కార్యక్రమాలు, డ్రగ్స్ నిర్మూలన చర్యలు, శాంతిభద్రతల పరిరక్షణ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజలకు సత్వర సేవలు అందించే విధంగా స్టేషన్ సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని,ప్రతి ఫిర్యాదును బాధ్యతతో స్వీకరించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది హాజరు, ఆయుధాల నిర్వహణ, కమ్యూనికేషన్ వ్యవస్థలు, అత్యవసర స్పందన విధానాలను కూడా ఎస్పీ పరిశీలించి తగిన సూచనలు చేశారు.ప్రజల సహకారంతోనే నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ సాధ్యమవుతుందని పేర్కొంటూ, అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో ఎస్బి సీఐ ఆదిరెడ్డి, మిర్యాలగూడ రూరల్ సీఐ పి.ఎన్.డి ప్రసాద్, వేములపల్లి ఎస్.ఐ వెంకటేశ్వర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ చిత్తారమ్మ పోచమ్మ గుడి నిర్మాణ పనులు

● ఆలయంలో 2 లక్షల నిధులతో గ్రానైట్ వేయించిన కొత్త స్రవంతి కిషోర్ గౌడ్





**మేడిపల్లి జూన్ 19( మన ప్రజావాణి)** బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని ఇంద్రానగర్ కాలనీలోని శ్రీ చిత్తారమ్మ ఆలయ చైర్మన్ జనిగే వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ చిత్తారమ్మ,పోచమ్మ గుడి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.వేద పండితులచే కడప చౌకోట్లు కూర్చోబెట్టడం,విగ్రహాల ప్రతిష్ట డేటు తేదీల నిర్ణయ కార్యక్రమం ఆలయ ప్రాంగణంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ పాల్గొని ఆలయ నిర్మాణంలో భాగంగా 2 లక్షల రూపాయలతో ఆలయ ప్రాంగణంలో గ్రానైట్, మార్బుల్స్ వేయించారు. ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యం అవ్వడం చాలా సంతోషకరమని, అమ్మవారి ఆశీస్సులతో బోడుప్పల్ ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని వేడుకుంటున్నట్లు కొత్త కిషోర్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తోటకూరి రవీందర్ యాదవ్,రేణుక, మేడ్చల్ జిల్లా బిజెపి పార్టీ జనరల్ సెక్రెటరీ గోనె శ్రీనివాస్,నాయకులు బద్దుల సత్యనారాయణ యాదవ్, రాపోలు ఉపేందర్,ఎ రాములు,వివిధ పార్టీల నాయకులు, ఇంద్ర నగర్ కాలనీ,జ్యోతి నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# చిమ్నాపూర్‌లో వన మహోత్సవం నిర్వహణ -- అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రారంభం




**సంగారెడ్డి మన సమగ్ర ప్రజావాణి జూన్ :19** కంది మండలంలోని చిమ్నాపూర్ గ్రామంలో సర్పంచి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం వన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలను నాటారు.అనంతరం సర్పంచి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం పలు కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. అలాగే గ్రామ భద్రతను దృష్టిలో ఉంచుకుని రూ.5 లక్షల వ్యయంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.విద్యా రంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రాథమిక పాఠశాలకు నూతన భవన నిర్మాణ కార్యక్రమాన్ని కూడా చేపట్టినట్లు వెల్లడించారు. గ్రామాభివృద్ధికి ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు కొనసాగిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రా సర్పంచ్ కృష్ణ గౌడ్ వర్డ్ మెంబర్స్ బి ర్ ఎస్ నాయకులు p సంజీవరావు ch అశోక్ గ్రామస్థులు పాలుగోన్నారు , గ్రామస్తులు పాల్గొన్నారు

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# జన్నారం పోలీసులపై హోంశాఖ సీరియస్

- ఎస్సై, లక్షెట్‌పేట్ సీఐ అక్రమాలపై డీజీపీకి కీలక ఆదేశాలు



ఆరోపణల ప్రకారం, తనకు రక్షణ కల్పించాల్సిన అధికారులు స్పందించకపోవడమే కాకుండా అసభ్య పదజాలంతో దూషించి

**ప్రజావాణి రిపోర్టర్ ఖానాపూర్ నియోజకవర్గం** జన్నారం మండలం ధర్మారం గ్రామానికి చెందిన దుర్గం లింగేశ్వర్ చేసిన ఫిర్యాదు రాష్ట్ర హోంశాఖ దృష్టికి చేరడంతో ఈ వ్యవహారం కీలక మలుపు తిరిగింది. తనకు ప్రాణహాని ఉందని, న్యాయం చేయాలని పలుమార్లు పోలీసులను ఆశ్రయించినప్పటికీ సరైన స్పందన లభించలేదని లింగేశ్వర్ ఆరోపించారు. ఈ నేపథ్యంలో బాధితుడు సమర్పించిన వినతిపత్రాన్ని పరిశీలించిన రాష్ట్ర హోంశాఖ, కేసుపై తక్షణ విచారణ జరిపి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)కి ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.బాధితుడు గతంలో సమర్పించిన ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న హోంశాఖ జనరల్ విభాగం, మెమో నెం. 7338/గ్రా/+వఅవతీఖ్రీ/26 ద్వారా డీజీపీకి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. జన్నారం పోలీస్ స్టేషన్ అధికారులపై వచ్చిన ఆరోపణలను సమగ్రంగా విచారించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాల్లో పేర్కొన్నట్లు సమాచారం.లింగేశ్వర్ మానసిక వేదనకు గురి చేశారని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేసినప్పటికీ, ఆ పిటిషన్ సంబంధిత అధికారులకు పంపించినప్పటికీ ఆశించిన స్థాయిలో చర్యలు జరగలేదని ఆరోపిస్తున్నారు.ఈ వ్యవహారంలో జన్నారం ఎస్సై, లక్షెట్‌పేట్ సీఐల పాత్రపై స్థానికంగా చర్చ జరుగుతోంది. ఉన్నతాధికారుల ఆదేశాలు ఉన్నప్పటికీ విచారణలో జాప్యం ఎందుకు జరుగుతోందనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. బాధితుడికి రక్షణ కల్పించడంలో నిర్లక్ష్యం జరిగిందా అనే అంశంపై కూడా ప్రజలు సమాధానం కోరుతున్నారు.తాజాగా హోంశాఖ జోక్యంతో డీజీపీ స్థాయిలో విచారణకు మార్గం సుగమం కావడంతో బాధితుడికి న్యాయం జరుగుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది. లింగేశ్వర్ కుటుంబానికి రక్షణ కల్పించి, ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు, ప్రజాసంఘా లు కోరుతున్నాయి.“ప్రజలకు రక్షణ కల్పించాల్సిన వ్యవస్థే ఫిర్యాదుదారులను ఇబ్బందులకు గురి చేస్తే సామాన్యుడికి న్యాయం ఎక్కడ దొరుకుతుంది?” అనే ప్రశ్న ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. డీజీపీ జోక్యం చేసుకుని ఈ వ్యవహారంలో త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్ ప్రతీక్ జైన్



**సంగారెడ్డి మన సమగ్ర ప్రజావాణి జూన్ :19**ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ఓలు), బూత్ లెవల్ ఏజెంట్లకు ఈ నెల 24వ తేదీలోగా శిక్షణ కార్యక్రమాలను పూర్తి చేయాలని సూచించారు.షెడ్యూల్ ప్రకారం జూన్ 25వ తేదీ నుంచి బీఎల్ఓలు తమ పోలింగ్ కేంద్రాల పరిధిలో ఇంటింటికి వెళ్లి అవసరమైన ఫారాలను పంపిణీ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి అర్హుడైన ఓటరిని గుర్తించి నమోదు చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు.అదేవిధంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు

# ఇల్లంతకుంట దేవస్థానంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

- శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన
- మండల అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో







**జమ్మికుంట జూన్ 19 (ప్రజావాణి)**ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగిందిఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నామనిఅన్నారుదేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ రాజ్యాంగ విలువల కాపాడటం సామాజిక న్యాయం యువతకు ఉపాధి అవకాశాలు రైతుల సంక్షేమంపేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాహుల్ గాంధీ నిరంతరం కృషి చేస్తున్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి దేశవ్యాప్తంగా పాదయాత్రలు నిర్వహించి సామాన్య ప్రజల గొంతుకగా నిలిచారనికొనియాడారుయువతలో చైతన్యం నింపుతూ దేశ భవిష్యత్తు కోసం కొత్త ఆలోచనలను ప్రోత్సహిస్తూ సమాన అవకాశాలు కలిగిన భారతదేశ నిర్మాణమే తన లక్ష్యమని రాహుల్ గాంధీ పలు సందర్భాల్లో స్పష్టం చేశారు. రైతులు కార్మికులు విద్యార్థులు మహిళలుఅన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషి ఆదర్శప్రాయంగా నిలుస్తోందని నాయకులు తెలిపారుఈ శుభ సందర్భంగా రాహుల్ గాంధీ కి భగవంతుడు ఆయురారోగ్యాలు ఆనందం ప్రసాదించాలని ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించి దేశ ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కల్పించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారుఈ కార్యక్రమంలో కనుమల్ల రామకృష్ణ, పెద్ది శివకుమార్ కనుమల్ల సంపత్ అన్నం ప్రవీణ్ గుత్తికొండ రవికుమార్ ఎండి అజ్గర్ పాషా మీస రాజయ్య, బైరెడ్డి కొండారెడ్డి మర్రి వీరారెడ్డి మేకల సురేష్ మూడెడ్ల రమేష్ బండి మల్లయ్య గురుకుంట్ల స్వామి ఆకుల రాము మిట్ట మోహన్ రావు భోగం సాయిరా జిల్లెల సందీప్రెడ్డి, కారింగుల రాజేందర్ గోలి కిరణ్ గొడిశాల పరమేశ్వర్ సింగిరెడ్డి గోపాలరెడ్డి గొడుగు మానస భోగం పృథ్వీరాజ్ ఆరే రమేశ్రెడ్డి గూడెపు ఓదేలు మారపల్లి వేణు రేణికుంట్ల రవీందర్ ధార నరేష్ జక్కు కుమారస్వామి మారపల్లి వంశీ జిల్లెల జలేందర్ రెడ్డిదాసరి తిరుపతి రెడ్డి మడిపల్లి కుమార్ తోట రాజు బోయిని విష్ణు బూర్గుల రాజు తెప్ప విజయ్ భోగం రాజేందర్ కాశమల్ల సతీష్ భోగం చిరంజీవి వంతడుపుల రాజు పోడేటి కుమార్ కాటిపల్లి రాజేశ్వర్ రెడ్డి కరింగుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ప్రీ ప్రైమరీ పాఠశాలను సందర్శించిన ఎంఈఓ పాపమ్మ



**చెన్నారావుపేట జూన్ 19 ప్రజావాణి:**మండలంలోని ఎల్లాయిగూడెం ప్రాథమికోన్నత పాఠశాలను మండల విద్యాధికారి ఎంఈఓ మానుపాటి పాపమ్మ శుక్రవారం సందర్శించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ విద్యాసంవత్సరం నుండి ఈ పాఠశాల ప్రీ ప్రైమరీగా ఎంపికైనట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం, తరగతి గదులు, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై విద్యా ప్రమాణాల మెరుగుదలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ,ఉపాధ్యాయులు యాకయ్య,స్వామి, రవిచంద్ర, రాజు, అక్షయ, పావని, వనిత మరియు సీఆర్పీ బాలు తదితరులు పాల్గొన్నారు.

# కొర్ర మోతు భౌతికకాయానికి జక్కా అశోక్ నివాళి



**చెన్నారావుపేట జూన్ 19 ప్రజావాణి** :మండలంలోని జల్లి గ్రామంలో గురువారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందిన కొర్ర మోతు భౌతికకాయానికి మాజీ ఎంపీపీ, మండల ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్ పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జల్లి సర్పంచ్ యాట సుధాకర్, సొసైటీ డైరెక్టర్ దొంతరబోయిన కొమ్మాలు, మండల బీఆర్ఎస్ నాయకులు కొర్ర శ్రీను, కొర్ర మోహన్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# ప్రభుత్వపాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు యూనిఫార్మ్స్ వెంటనే అందించాలి

- ప్రభుత్వ విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గుండ్ల సింగారంలో నిప్రభుత్వపాఠశాల సందర్శన
- SFI హనుమకొండజిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్



**పరకాల, జూన్ 19(ప్రజా వాణి):** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు వెంటనే పాఠ్యపుస్తకాలు యూనిఫార్మ్స్ స్కూల్ బ్యాగ్స్ అందించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్ మంద శ్రీకాంత్ అన్నారు శుక్రవారం రోజున హనుమకొండలోని గుండ్ల సింగారం లో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలను ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ హనుమకొండ జిల్లా వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఇప్పటివరకు సరిగా వారికి స్కూలు యూనిఫామ్స్ పాఠ్యపుస్తకాలు స్కూల్ బ్యాగ్స్ రాలేదన్నారు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమై 4,5 రోజులు గడుస్తున్న ఇప్పటివరకు వారికి అందవలసిన పాఠ్యపుస్తకాలు యూనిఫార్మ్స్ స్కూల్ బ్యాగ్స్ రాలేదన్నారు ప్రభుత్వ విద్య రంగ సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారన్నారు విద్య సంస్థలు ప్రారంభం కాక ముందే నుంచే తెలంగాణ రాష్ట్రంలో హనుమకొండ జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేటు పాఠశాలలు జూనియర్ కళాశాలలో పాఠ్యపుస్తకాలు యూనిఫార్మ్స్ అమ్ముతున్న కూడా విద్యాశాఖ అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదన్నారు రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు ప్రారంభమైనప్పటికీ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫార్మ్స్ రాలేదన్నారు ప్రభుత్వం పేద విద్యార్థుల పక్షాన ఉందా లేదా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల పక్షాన ఉందా అని ఒక్కసారి ఆలోచించుకోవాలని అన్నారు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేవన్నారు త్రాగునీరు టాయిలెట్స్ మరుగుదొడ్లు స్పోర్ట్స్ కిట్స్ కంప్యూటర్స్ ల్యాబ్స్ గ్రౌండ్స్ తరగతుల గదులలో ఫ్యాన్స్ లైట్స్ సరైన టీచర్స్ లేకపోవడం ఇంకా ఎన్నో సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు యూనిఫార్మ్స్ స్కూల్ బెల్ట్ స్కూల్ బ్యాగ్స్ త్వరగా అందించలన్నారు అలాగే వారి యొక్క మౌలిక సదుపాయాల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు లేదంటే హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని అలాగే జిల్లా విద్యాశాఖ అధికారి డిఇఓ కార్యాలయాన్ని విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ముట్టడిస్తామని రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ ప్రభుత్వన్నీ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు చెన్నూరి సాయి కుమార్ కుమార్ అనుపు రణదీప్ అభిషేక్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# పాఠ్యపుస్తకాలను పాఠశాలలో విక్రయిస్తున్న స్కూల్ పై ఎంఈఓ మౌనం ఎందుకు:

- వర్కల శివకిశోర్ గౌడ్



**మేడిపల్లి జూన్ 19( మన ప్రజావాణి)** జీవో నెం.42ను ఉల్లంగిస్తూ పాఠశాల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలను పాఠశాలలో విక్రయిస్తున్న మేడిపల్లి మండల్ లో ప్రైవేట్ స్కూల్ పై మండల విద్యాశాఖ అధికారి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అని ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి జె.ఏ.సి రాష్ట్ర కో-కన్వీనర్ వర్కల శివకిశోర్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా వర్కల శివ గౌడ్ మాట్లాడుతూ జీవో నెం.42లో స్పష్టంగా విద్యాశాఖ అనేక నియమ నిబంధన లను పొందుపరిచిందని, ప్రధానంగా ఫీజులు, పాఠ్యపుస్తకాలు,స్కూల్ యూనిఫామ్,టై,బెల్ట్ వంటి అంశాలను నిశితంగా పొందుపరిచారని అన్నారు. ఏ ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల్లో కూడా ఆయా పాఠశాలలకు సంబంధించిన పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలను,ఇతర వస్తువులను పాఠశాల ఆవరణలో విక్రయాలు చేయరాదని స్పష్టంగా అదేశాలున్నాయన్నారు. కానీ ఆ ఆదేశాలను భేఖాతరు చేస్తూ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో వేలాది రూపాయలు ఫీజుల రూపంలో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వసూళ్లు చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారులు జిల్లా వ్యాప్తంగా తక్షణమే అన్ని పాఠశాలల్లో తనికీలు చేపట్టాలని,నిబంధనలను ఉల్లంగిస్తున్న విద్యాసంస్థల పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ‘ఆశ ‘స్కీమ్ మెంబర్లుగా గాజుల రామమూర్తి, షాహజాన్ పర్వీన్





**కొత్తగూడెం/మన ప్రజావాణి (జూన్ 19):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ‘ఆశ’ స్కీమ్ నందు ప్యానెల్ న్యాయవాదులుగా సీనియర్ న్యాయవాదులు గాజుల రామమూర్తి, షాహజాన్ పర్వీన్ లను జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. ప్రేమలత నియమించారు. ఆశ ‘స్కీమ్ మెంబర్ల ప్రధాన లక్ష్యం బాల్య వివాహాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి. బాల్య వివాహాలను అరికట్టడం, బాధిత బాలికలకు సహాయము అందించడం, అవసరమైన న్యాయ పరిరక్షణ కల్పించడం, అలాగే ప్రజలలో చట్టపరమైన అవగాహన పెంపొందించడం ముఖ్య లక్ష్యంగా ఈ కార్యక్రమాల నిర్వహించబడుతారు. అవసరమైన సందర్భంలో తక్షణ చర్యలకు సమన్వయం చేయడంలో తమ తమ సేవలను అందించనున్నారని ఆమె తెలిపారు.

# నీరుకుళ్ళలోనే తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలి

- నాడు పది గ్రామాల విద్యార్థులను తీర్చిదిద్దిన పాఠశాల




**పరకాల /ఆత్మకూరు, జూన్ 19(ప్రజా వాణి ):**ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ, పెంచికలపేట, కేశవాపురం గ్రామాల మధ్యన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను నీరుకుళ్లలోనే ఏర్పాటు చేయాలని, ఈ విషయంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.గతంలో నీరు కుళ్ళ హై స్కూల్ విద్యా కేంద్రంగా బాసిల్లింది. లక్ష్మీపురం, దేశైపల్లి, మైసంపల్లి, ముద్దునూరు, గుడ్డేలేగుల పల్లి, బందంపల్లి, తదితర 10 గ్రామాల నుంచి విద్యార్థులు విద్యనభ్యసించారని గ్రామస్థులు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన నీరుకుళ్ల గ్రామంలో చదివిన అనేక మంది నేడు ఉన్నతాధికారులు, ఉపాధ్యాయులు, వైద్యులు, ఇంజనీర్లు, ప్రజాప్రతినిధులుగా ఎదిగారని స్థానికులు గుర్తు చేస్తున్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న రేవూరి ప్రకాష్ రెడ్డి కూడా ఈ గ్రామ పాఠశాలలోనే విద్యాభ్యాసం చేసిన విషయాన్ని వారు ప్రస్తావిస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను మొదట నీరుకుళ్లలో ఏర్పాటు చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో ప్రజలు ఎంతో ఆశలు పెట్టుకున్నారని ప్రజలు వివరించారు.ఇప్పుడు స్థల మార్పు వార్తలు నిరాశకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. 163 జాతీయ రహదారి సమీపంలో నీరుకుళ్ల గ్రామం భౌగోళికంగా కేంద్ర ప్రాంతంలో ఉండటంతో పాటు పెంచికలపేట, కేశవాపురం తదితర గ్రామాల విద్యార్థులకు కూడా సులభంగా చేరుకునే అవకాశం ఉందని ప్రజలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాజకీయాలకు అతీతంగా నిర్ణయం తీసుకోవాలని వారు కోరుతున్నారు.“మా గ్రామంలోనే చదివి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగిన రేవూరి ప్రకాష్ రెడ్డి ఈ అంశంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను నీరుకుళ్లలోనే ఏర్పాటు అయ్యేలా ప్రభుత్వం వద్ద చొరవ తీసుకుని మా ప్రాంత విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలి” అని మూడు గ్రామాలజ ప్రజలు ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి కి విజ్ఞప్తి చేస్తున్నారు.

## భక్తిశ్రద్ధలతో గుండాలమ్మ తల్లి బోనాలు





**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 19 :**గరిడేపల్లి మండల కేంద్రంలో గల గుండాల మిట్టలో గల గుండాలమ్మ తల్లి నాలుగవ వార్షికోత్సవం గుండాలమ్మ తల్లి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కనుల పండగ గా నిర్వహించారు ఉదయం 5 గంటల నుండి అమ్మవారి కి అభిషేకాలు అలంకరణ నిర్వహించి బోనాలు ఊరేగింపుగా మేళ తాళాలు డీజే చప్పులతో వచ్చి మహిళలు గ్రామ పెద్దలు పుర ప్రముఖులు అమ్మవారికి బోనాలు మొక్కులు చెల్లించుకున్నారు తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ అన్నదాన కార్యక్రమంలో గరిడేపల్లి గ్రామ ప్రజలు చుట్టుపక్క గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ అన్నదాన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి పైడిమర్రి రంగనాథ్ పెండెం శ్రీనివాస్ బండ నర్సిరెడ్డి ఓరుగంటి శ్రీనివాస్ గ్రామ పురోహితుడు కొంపెల్లి కృష్ణశాస్త్రి గుండాలమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## హోటల్లు పానీపూరి సెంటర్ల తనిఖీలు

- నాసిరకం పదార్థాలు తయారు చేస్తే చర్యలు తప్పవు!
- ఎంపీఓ బిరయ్య




**వీర్నపల్లి జూన్ 19 మన సమగ్ర ప్రజావాణి:**రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలోని పానీపూరి సెంటర్లు, హోటల్లను మండల ఎంపిఓ బిరయ్య గ్రామపంచాయతీ కార్యదర్శి సిబ్బందితో కలసి ముమ్మర తనిఖీలు నిర్వహించారు. హోటల్ పానీపూరి నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని హోటళ్ళలో నాసిరకం నూనెలు పిండి పదార్థాలను వాడరదాని పుల్సిన కృళ్లిన పదార్థాలు వాడి ప్రజల ఆరోగ్యనికి హాని కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా హోటల్ పానీపూరి సెంటర్లను సిజ్ చేస్తామని అన్నారు

## శ్రీశైలం దేవస్థానంలోని ఊయలసేవ



**నంద్యాల జిల్లా శ్రీశైలం జూన్ 19( ప్రజావాణి)**లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (19.06.2026 ) సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవను నిర్వహించనున్నది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది.అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడుతుంది.ఊయలసేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడుతాయి.. పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.

## ఘనంగా రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలు



**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి జూన్ 19**రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు శాఖ అధ్యక్షుడు గర్రేపల్లి ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో సుందిల్ల,సింగిరెడ్డి పల్లి,చందన పూర్,ముస్త్యాల కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, వార్డు సభ్యులు, అన్నివిభాగాల నాయకులు, దేవాలయ చైర్మెన్,పాలక వర్గ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,తాజా మాజీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,పార్టీ కార్యకర్తలు,కాంగ్రెస్ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... రాహుల్ గాంధీ ప్రజాస్వామ్య పరిరక్షణ,సామాజిక న్యాయం,దేశ అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని కొనియాడారు.ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు కలగాలని,ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కల్పించాలని భగవంతుణ్ణి ప్రార్థించారు.

## సాంస్కృతిక కార్యక్రమాలు




**నంద్యాల జిల్లా శ్రీశైలం జూన్ 19 ( ప్రజావాణి )**దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (19.06.2026) వారాహి డాన్సు అకాడమీ, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఈ కార్యక్రమములో మహాగణపతిం, మూషికవాహన, ఆనందనర్తనగణపతిం, శివశివ శంకరా, ఆనందతాండవం, శివతాండవం, శంభో...శివశంభో.. తదితర గీతాలకు అక్షిత, కీర్తన తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు.కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# కాంగ్రెస్ పార్టీకి జై కొట్టిన వేములవాడ చేనేత నూతన పాలకవర్గం...!

- మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీ చేరిన వేములవాడ చేనేత సహకార పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు.



**సిరిసిల్ల జిల్లా //వేములవాడ // జూలై -19 (ప్రజావాణి) ఆర్ సి ఇంచార్జ్, తాటిపల్లి. నరసింహస్వామి.**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఇటీవల జరిగిన చేనేత పారిశ్రామిక సహకార సంఘ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ, ఉప అధ్యక్షులు తాటికొండ రాజయ్య, కార్యదర్శి పారవెల్లి రాజేశం, కోశాధికారి రాపెల్లి దేవదాసు, కార్యవర్గ సభ్యులు మూకుమ్మడిగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు... వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా చేనేత రంగ అభివృద్ధి, నేతన్నల సంక్షేమం, వేములవాడ ప్రాంత ప్రగతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై విశ్వాసం వ్యక్తం చేస్తూ నూతన పాలకవర్గం కాంగ్రెస్ పార్టీకి తమ పూర్తి మద్దతు ప్రకటించింది.చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం, ఉపాధి అవకాశాల పెంపు, సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. చేనేత రంగానికి మరింత ప్రోత్సాహం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు.

# పలాస లో అధికార పార్టీపై పోటీకు సిద్దమంటున్న మూడో రాజకీయ వ్యక్తి దువ్వాడ శ్రీధర్ ?

- ఎన్నికలకు మూడేళ్లు ముందే పోటీ చేసేందుకు సిద్ధం అంటున్న దువ్వాడ ?
- పలాస లో మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు మరోసారి పోటీచేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు..
- "పలాస" లో సామాజిక వర్గము పై ఆశలు పెట్టుకున్న దువ్వాడ ?





**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేసిన పలాస నియోజకవర్గం లో ఇంతకు ముందు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగు దేశము పార్టీ నుంచి సీనియర్ నాయకులు గౌతు శ్యామసుందర శివాజీ గెలిచారు., అనంతరము స్వర్గీయ రాజశేఖర రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్న అప్పుడు పలాస నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ నుంచి స్వర్గీయ జుత్తు జగన్నాయులు ఇక్కడ ఎమ్మెల్యే గా ప్రజలు ఎన్నుకున్నారు. అప్పటి రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్సార్ రాజశేఖర్ రెడ్డి మరణము అనంతరం జరిగిన ఎన్నికల్లిన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు పలాస నియోజకవర్గం లో గంగపుత్రులు నుంచి డాక్టర్ అప్పలరాజు ఇక్కడ పోటీ చేసి గెలిచి మంత్రి పదవి దక్కిందుకున్నారు. అనంత రము జరిగిన కూటమి పార్టీలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కు మధ్య జరిగిన పోటీల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన డాక్టర్ అప్పలరాజు కూటమి అభ్యర్థి గౌతు శిరీష పై ఘోరంగా ఓటమీ పాలయ్యారు.కూటమి ప్రభుత్వం అధికారము లోకి వచ్చాక రెండేళ్ళు అయినా ప్రజలకు న్యాయం చేయడం లో విఫలం అయ్యారని విమర్శలు ఉన్నాయి.. దీంతో ఇక్కడ మూడో వ్యక్తి మరో రాజకీయ శక్తిగా కొనసాగుతు, రేపు ఎన్నికల్లో పోటీ చేయాలన్న ఆలోచనకు రంగము సిద్ధము కావడపై ఇక్కడ చర్చ జరుగుతుంది.దువ్వాడ శ్రీధర్ సామాన్య మధ్యతరగతి వర్గానికి చెందిన మాజీ పలాస మాజీ పీఏ సిఎస్ అధ్యక్షులు గా పనిచేసిన సంగతి అందరికీ తెలిసిన విషయం. అలాంటి సాధారణ వ్యక్తి రానున్న ఎన్నికల్లో పలాస నుంచి పోటీ చేయాలని ఇక్కడ తన అనుమాన సంఘాలు కోరుతున్నాయి..

కొత్త పలాస సెగ్మెంట్ లో కాలింగ్ సామాజిక వర్గానికి చోటు లేకుండా పోయింది..

దువ్వాడ నమ్ము కొంటుంది కాలింగ్ సామాజిక వర్గము పై నే?

ఉద్దాన ప్రాంతము , పలాస జీడి వ్యాపారులు పై అభిమానము చోటు కోసము ప్రయత్నాలు..

పలాస నియోజక వర్గంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కొత్త సామాజిక వర్గానికి ఎమ్మెల్యే గా అవకాశము ఇచ్చేందుకు వీలుగా ఇక్కడ సన్నాహాలు చేస్తున్నారు.

పలాస నియోజక వర్గం ఏర్పాటు తర్వాత ఎమ్మెల్యే గా కళింగ సామాజిక వర్గానికి అవకాశము రాలేదు.గతము లో సోంపేట అలాగే టెక్కలి నియోజక వర్గానికి మధ్యలో ఉన్న పలాస లో సీనియర్ నాయకులు స్వర్గీయ హనుమంతు అప్పయ్య దొర అలాగే స్వర్గీయ డాక్టర్ రేవతిలులు ఇక్కడ నుంచే గెలిచారు .




ఆతర్వాత ఏర్పడిన పలాస నియోజకవర్గం లో కళింగ సామాజిక వర్గానికి పలాస లో ఎమ్మెల్యే గా పోటీ చేసే అవకాశం ఆయా పార్టీలు ఇవ్వాల్ దని ఇక్కడ చర్చ జరుగుతుంది..ఈ నేపథ్యంలో పలాస నియోజకవర్గం లో రానున్న ఎన్నికల్లో పలాస నుంచి పోటీ చేసేందుకు కళింగ సామాజిక వర్గం నుంచి పోటీ చేసేందుకు దువ్వాడ శ్రీధర్ భారీ ఎత్తున సన్నాహాలు చేస్తున్నారనీ రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు..

# జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల హాస్పిటల్గా అప్ గ్రేడ్ చేయాలి ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

- సమయపాలన పాటించని డాక్టర్లపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి
- సిపిఎంజిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి







**జమ్మికుంట జూన్19 (ప్రజావాణి)**జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిని వంద పడకల ఆసుపత్రిగా రాష్ట్ర ప్రభుత్వం అప్ గ్రేడ్ చేయాలని సిపిఎంజిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారుఈరోజు జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సిపిఎం పార్టీ జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు ఆస్పత్రిలో ఉన్న పేషంట్లతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారుఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ జమ్మికుంట చుట్టుపక్కల 300 పైచిలుకు గ్రామాలకు కూడలిగా ఉన్న ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేసి అందుకు తగిన డాక్టర్లను,సిబ్బందిని వైద్య పరికరాలను సమకూర్చాలని డిమాండ్ చేశారు. దశాబ్దాల కాలం నుండి 30 పడకల ఆసుపత్రికె పరిమితం చేశారని రెండు నెలల క్రితం 50 పడకల ఆసుపత్రిగా అఫ్గ్రేడ్ చేస్తున్నట్టు ప్రకటిం చినప్పటికీ ఆచరణలో అడుగు ముందుకు పడలేదన్నారుచిన్న చిన్న ప్రమాదాలు జరిగిన ఎక్స్ రే సౌకర్యం లేకపోవడం వలన సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని దీనితో పేషంట్లకు ఆర్థిక ,భారం పడుతుందన్నారు స్కానింగ్ సెంటర్ లేకపోవడం వలన స్థానిక ప్రైవేట్ స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు పేషంట్ల నుండి పెద్ద ఎత్తున దోపిడీ చేస్తున్నారని విమర్శించారు పేషెంట్లకు అన్ని రకాల టెస్టులు చేయాలని అన్నారు. డయాలసిస్ సెంటర్ ప్రకటించి సంవత్సరం అవుతున్న ఇప్పటివరకు అమలు కావడం లేదని దీనివలన డయాలసిస్ పేషెంట్లు హనుమకొండ కరీంనగర్ ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందనిరాష్ట్ర ప్రభుత్వం హడావిడిగా పేపర్ ప్రకటనలకే డయాలసిస్ కేంద్రం మంజూర అయిందని ప్రకటిస్తున్నారని ఆచరణలో మాత్రం అమలు కావడం లేదన్నారు. ఔట్సోర్సింగ్ కార్మికులందర్నీ వెంటనే పర్మినెంట్ చేయాలని కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారుహాస్పటల్లో రోగులకు సరిపడా డాక్టర్స్ లేకపోవడం వల్ల రోగులు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను మరియు స్టాఫ్ నర్స్ తో పాటు సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారుడాక్టర్లు వైద్య సిబ్బంది దూర ప్రాంతాల నుండి కాకుండా జమ్మికుంట లోనే నివాసం ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు సమయపాలన పాటించని ఎల్ డి సి యు డి సి సీనియర్ అసిస్టెంట్ ఫార్మసిస్టులపై శాఖపరమైన చర్యలుతీసుకోవాలన్నారు సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారుఈ సందర్భన కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు వడ్లూరి కిషోర్ జక్కుల రమేష్ యాదవ్ దండిగారి సతీష్ కన్నం సదానందం రావుల ఓదెలు జీడి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ యోగ డే సందర్బంగా కొందుర్గు కుంగ్ - ఫు విద్యార్థుల ప్రతిభ

- న్యూ మంక్స్ కుంగ్ - జాతీయ అధ్యక్షులు రాజా శిఖమని మరియు పొన్నం రవిచంద్ర ఆధ్వర్యంలో సర్టిఫికెట్ ల ప్రదానోత్సవం.....
- ఇంటర్ నేషనల్ యోగ డే లో పాల్గొన్న తెలంగాణ చీఫ్ ఇన్స్ట్రక్టర్ జిల్లెల రమేష్...

**షాద్ నగర్ ప్రజావాణి జూన్ 19 :**అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని నేడు కె ఎల్ హెచ్ యూనివర్సిటీ లోని ఆడిటోరియం , బౌరం పేట్ , హైదరాబాద్ లొ జరిగిన ఇంటర్నేషనల్ యోగ డే నీ పురస్కరించుకొని యోగ కార్యక్రమంలొ న్యూ మంక్స్ కుంగ్ – ఫు కొందుర్గు మరియు చించోడ్ విద్యార్థులు పాల్గొని యోగలో పెర్ఫార్మన్స్ చూపించడం జరిగింది. జాతీయ న్యూ మంక్స్ కుంగ్ – ఫు ప్రెసిడెంట్ జాతీయ అధ్యక్షులు రాజా శిఖమని మరియు పొన్నం రవిచంద్ర చేతుల మీదుగా సర్టిఫికెట్ లు అందుకోవడం జరిగింది. న్యూ మంక్స్ కుంగ్ –ఫు తెలంగాణ అసోసియేషన్ వెంకటపానీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది... ఈ కార్యక్రమానికి తెలంగాణ చీఫ్ ఇంస్ట్రక్టర్ జిల్లెల రమేష్ మరియు కార్తీక్, నాహీద్ , కర్ణాకర్ పాల్గొన్నారు...



# రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా పసికందులకు భరోసా -- ఫిక్స్డ్ డిపాజిట్లు చేసిన నీలం మధు ముదిరాజ్

**పటాన్చెరు, జూన్ 19 (ప్రజావాణి):** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా పటాన్చెరు నియోజకవర్గంలోని ముత్తంగి డివిజన్‌లో మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన నీలం మధు ముదిరాజ్, అక్కడ జన్మించిన పసికందుల పేర్లపై ఫిక్స్డ్ డిపాజిట్లు చేసిన చెక్కులను వారికి అందజేశారు. వారి భవిష్యత్‌కు ఆర్థిక భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాహుల్ గాంధీ జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. సమాజంలోని పేదలు, బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడానికి ఇలాంటి కార్యక్రమాలు




నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, పార్టీ కార్యకర్తలు, యువజన



నాయకులు, మహిళా నాయకులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# చేనేత సహకార సంఘం ఎన్నికలో ఏకగ్రీవంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన

- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్
- చేనేత సహకార సంఘం ఎన్నికలో ఏకగ్రీవంగా ఎన్నిక అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి తో మాట్లాడిన చైర్మన్



**జమ్మికుంట జూన్ 19 ( ప్రజావాణి)** జమ్మికుంట పట్టణంలోనిచేనేత సహకార సంఘం ఎన్నికలో ఏకగ్రీవంగా ఎన్నుకునామని ఆయన తెలిపారు మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ చేనేత కార్మికుల సంక్షేమం అభివృద్ధి కోసం సంఘం మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షిస్తూ చేనేత రంగం పురోగతికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఉడుత రమేష్.సభ్యులురాజేందర్, దామోదర్. రాజమౌళి శ్రీను,సంధ్య,సరోజనమల్లయ్య,శివ తదితరులు పాల్గొన్నారు

# నేటి తరం యువతకు ఆదర్శం రాహుల్ గాంధీ

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- షాద్‌నగర్‌లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**షాద్ నగర్ ప్రజావాణి జూన్ 19:**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ రాహుల్ గాంధీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం మాట్లాడిన ఎమ్మెల్యే శంకర్, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమ్మిళిత అభివృద్ధి విలువల పట్ల రాహుల్ గాంధీకి ఉన్న అంకితభావం ప్రశంసనీయమని అన్నారు. ప్రస్తుత



రాజకీయ పరిస్థితుల్లో ఎన్నో సవాళ్లు ఎదురైనా తాను నమ్మిన సిద్ధాంతాల కోసం రాహుల్ గాంధీ ధైర్యంగా నిలబడుతున్నారని కొనియాడారు. దేశం కోసం అసాధారణ త్యాగాలు చేసిన కుటుంబ వారసత్వాన్ని వినయంతో, నిబద్ధతతో ముందుకు తీసుకెళ్తున్న నాయకుడు రాహుల్ గాంధీ అని పేర్కొన్నారు. భారతదేశాన్ని ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించే ఆదర్శ నాయకుడిగా రాహుల్ గాంధీ ఎదిగారని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ఆయనకు మంచి ఆరోగ్యం, ఆనందం, అపార శక్తి కలగాలని, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు అభిమానులతో పాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ , సీనియర్ నేత ఆగిర్యల కృష్ణ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోగురి పురుషోత్తం రెడ్డి, అన్మాగల్ల రమేష్ , జాకరాం చంద్రశేఖర్, కుమార స్వామి గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజు గౌడ్,పట్టణ అధ్యక్షుడు నల్లమోనీ శ్రీధర్ నేతలు శ్రీధర్ రెడ్డి, ఇబ్రహీం,కొమ్ము కృష్ణ, ర్యా కల శ్రీనివాస్, చించేడ్ అనంతం, చేగురి రాఘవేందర్ గౌడ్, తుపాకుల శేఖర్ ముదిరాజు,నడి కూడ యాదగిరి యాదవ్, రోమియో రమేష్,గంగన మోని సత్తయ్య, మహబూబ్, కాంగ్రెస్ పార్టీనాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు..

# ఆర్మూర్‌లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**ఆర్మూర్ టౌన్, జూన్ 19(ప్రజావాణి):** ఆర్మూర్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, ఎ ఎం సి చైర్మన్ సాయిబాబా గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ప్రజా పాలన విజయవంతంగా అమలవుతుందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పానీపూరి ఘటనతో అప్రమత్తమైన అధికారులు

- పానీ పూరి విక్రయ దుకాణాల్లో తనిఖీలు
- సిరిసిల్ల, వేములవాడలో నిర్వాహకులకు అవగాహన
- అపరిశుభ్రంగా ఉన్న వాటిని తొలగింపు.

**రాజన్న సిరిసిల్ల/ప్రజావాణి** ప్రభుత్వ ఆదేశాల మేరకు, సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, వైద్య శాఖ అధికారులు, ఆహార భద్రతా అధికారి సంయుక్తంగా శుక్రవారం పానీపూరి విక్రయ దుకాణాల్లో తనిఖీలు చేశారు. ఈ తనిఖీల సమయంలో, అపరిశుభ్రమైన పరిస్థితుల్లో తయారు చేసిన పూరీలు, పప్పు, నీరు అధికారులు గుర్తించారు. అపరిశుభ్రంగా ఉన్న వాటిని వెంటనే సిబ్బందితో తొలగింపజేశారు. ఆహార



పదార్థాల తయారీ లో పాటించాల్సిన జాగ్రత్తలు, నియమాలను నియమాలపై అవగాహన కల్పించారు. పని సమయంలో తప్పనిసరిగా ఆప్రాన్లు, హెయిర్ క్యాప్స్ ధరించాలని వారికి ఆదేశాలు జారీ చేశారు. అలాగే, పానీ నమూనాలను కూడా



సేకరించారు. తనిఖీలో వేములవాడ ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖితారెడ్డి, మున్సిపల్ కమిషనర్లు ఖాదర్ పాషా, లోకేష్, డిప్యూటీ డీ ఎంహెచ్ఓ ఏంజెలా ఆల్ఫ్రెడ్, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

**చెన్నారావుపేట జూన్ 19 ప్రజావాణి** మండలంలోని కోనాపురం శివారులో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. బాధితులను గూడూరు మండలం బ్రాహ్మణపల్లికి చెందిన సామగాని స్వామి(38), సాంబయ్యపల్లికి చెందిన ఆకారపు రామ్ చరణ్(17)గా గుర్తించారు. ప్రమాద స్థలంలో గాయాలపాలైన బాధితులను చూసి స్థానికులు 108కి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే చెన్నారావుపేట 108 అంబులెన్స్ పైలట్ వైనాల నాగరాజు, ఈఎంటీ ప్రవీణ్ హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స అందించి, వెంటనే నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# అంగన్వాడీలో సామూహిక అక్షరాభ్యాసం



**రాయికల్, జూన్ 19 (ప్రజావాణి):** రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం "అమ్మ మాట - అంగన్వాడి బాట" కార్యక్రమంలో భాగంగా మూడు సంవత్సరాల చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులతో "అ అంటే అమ్మ" అని అక్షరాలు దిద్దించారు. పిల్లల చేతులతో తల్లులే బియ్యంలో అక్షరాలు రాయించి విద్యాభ్యాసం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుల అంజయ్య పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. అంగన్వాడీ టీచర్లు మ్యాకల దివ్య, మ్యాకల అన్నపూర్ణ, ఆయాలు పోలు రాధ, మ్యాకల రాజేశ్వరి, తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా -- 350 పిల్లలకు సైకిళ్ల పంపిణీ








**మన సమగ్ర ప్రజావాణి జూన్ 19 సంగారెడ్డి ప్రతినిధి** సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ 50వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పుజగ్గారెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు 350 పిల్లకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో (టీజీఐఐసి) చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు సైకిళ్లను అందజేశారు. చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాహుల్ గాంధీ యువత, విద్యార్థుల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేయడం ద్వారా వారి విద్యాభ్యాసానికి ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు,పెన్సిల్ కిట్ల పంపిణీ





**శేరిలింగంపల్లి,జూన్ 19(మన సమగ్ర ప్రజావాణి):-** ప్రజా గొంతుకై నిలిచిన నాయకుడు, రాజ్యాంగ రక్షణే శ్వాసగా సాగుతున్న ప్రజా పంథా. అడుగుడుగునా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న మా జన హృదయ విజేత,నిజాయితీ,ధైర్యమే ఆయుధాలుగా ఎంతటి అడ్డంకులు ఎదురైనా ప్రజల కోసం నిలబడే నిజమైన ప్రజా నాయకుడ. "ద్వేషపు మార్కెట్లో ప్రేమ దుకాణాన్ని తెరిచి (మొహబ్బత్ కీ దుకాన్),దేశాన్ని ఐక్యత వైపు నడిపిస్తున్న నిగర్వి."ప్రజా సంక్షేమం కోసం, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆయన చేస్తున్న నిరంతర కృషి,అంకితభావం ఎంతో స్ఫూర్తిదాయకం. కాంగ్రెస్ అగ్రనేత, మా నాయకుడు శ్రీ రాహుల్ గాంధీలి గారి జన్మదినాన్ని పురస్కరించు కుని,ఈరోజు హాఫీజ్‌పేట్ ప్రభుత్వ పాఠశాలలో కాంగ్రెస్ నాయకులు గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో కేక్ కట్ చేసి ,విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం గౌతమ్ గౌడ్ చేతుల మీదుగా పాఠశాల విద్యార్థి-విద్యార్థినులకు ఉచితంగా పుస్తకాలు,పెన్సిల్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా గౌతమ్ గౌడ్ మాట్లాడుతూ,దేశ ప్రజల సంక్షేమం కోసం, ప్రజాస్వామ్య రక్షణ కోసం రాహుల్ గాంధీ గారు నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ గారిని దేశ ప్రధానమంత్రిగా చూడాలన్నదే తమ ఆకాంక్ష అని ఆయన ఈ సందర్భంగా వ్యక్తపరిచారు. దేశ భవిష్యత్తును మార్చగలిగే నాయకత్వం ఒక్క రాహుల్ గాంధీ గారికే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,స్థానిక నాయకులు జమీర్ (లిమ్ర),జ్ఞానేశ్వర్, వీరేందర్,గోపి,సుధీష్,జహీర్,రాము, ఇమ్రాన్,వికాస్ మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పారదర్శకత, పటిష్ఠతకై "సర్" ప్రక్రియలో భాగం పంచుకోండి: ఆర్డీఓ పిలుపు....!

- "సర్" ప్రక్రియ సంపూర్ణ విజయవంతంకై, పటిష్ఠతకై,పారదర్శకతకై,రాజకీయ పార్టీలు భాగస్వాములు కావాలని ఆర్డీఓ కె.ఎస్.బి.కుమారి విజ్ఞప్తి.



**సిరిసిల్ల జిల్లా //వేములవాడ // జూలై -19 (ప్రజావాణి) ఆర్ సి ఇంచార్జ్, తాటిపల్లి. నరసింహస్వామి.**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఆర్డీఓ ఆఫీస్ ఆవరణలో శుక్రవారం రోజున ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైనధని,విలువైనదని,వజ్రాయుధం లాంటిదని, హర్హులైన వారందరికీ ఓటు హక్కు లభించేలా కృషి చేయాలని ఆర్డీఓ పిలుపు! ఓటర్ల జాబితా సవరణలో ఎలాంటి పొరపాట్లు జరుగకుండ,పారదర్శకంగా జరిగేలా నిరంతరం క్షేత్ర స్థాయిలో అన్ని వర్గాలు కృషి చేయాలని ఆర్డీఓ విజ్ఞప్తి! "సర్" ప్రక్రియ సంపూర్ణ విజయవంతంకై ప్రభుత్వ పరంగా బి ఎల్ ఓ లు,రాజకీయ పార్టీల పక్షాన బి ఎల్ ఏ లు సమన్వయంతో ఓటర్ల వివరాలను క్షున్నంగా పరిశీలించాలని ఆర్డీఓ విజ్ఞప్తి! జూన్ 25 నుండి జులై 24 వరకు ఇంటింటికీ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)ప్రక్రియను వియవంతం చేయాలని, హర్హులైన వారందరికీ ఓటు హక్కు లభించేలా కృషి చేయాలని,సర్ ప్రక్రియ కార్యక్రమం పటిష్టవంతంగా,పారదర్శకంగా,సంపూర్ణంగా,పారదర్శకంగా,పటిస్తవంతంగా జరుగుటకు గాను ప్రభుత్వపరంగా బి ఎల్ ఓ లు,వివిధ రాజకీయ పార్టీల పరంగా బి ఎల్ ఏ లు కృషిచేయాలని,అన్ని వర్గాలు సర్ ప్రక్రియ విజయవంతకై భాగస్వాములు కావాలని వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో జరిగిన అఖిలపక్ష నేతల సమావేశంలో వేములవాడ ఆర్డీఓ కె.స్.బి.కుమారి అన్నారు. హర్హులైన ఓటర్ల పేర్లను మాత్రమే ఎన్నికల జాబితాలో ఉంచ్చేందుకు,అనర్హుల పేర్లను తొలగించే లక్ష్యంతో సర్ ప్రక్రియ చేపడుతున్నామని ఆర్డీఓ అన్నారు. సర్ అనగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అని,ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితా సరిచేయు విధానమని,ఓటర్ల జాబితాలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా,వేములవాడ నియోజకవర్గంలోని 262 బూతులలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా బూతు స్థాయిలో నిశితంగా పరిశీలించాలని,బూతు స్థాయిలో బి ఎల్ ఓ లు, బి ఎల్ ఏ లు చురుకుగా పనిచేయాలని అర్హుల ఓట్లు జాబితా నుండి తొలగి పోకుండా చూడాలని ,అనర్హుల పేర్లను జాబితా నుండి తొలగించుటకు చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ కోరారు. సమావేశంలో అఖిలపక్ష పార్టీ నేతలు పొలాస నరేందర్,మైలారం రాము, పిన్నింటి హన్మాండ్లు,చింతలకోటి రామస్వామి గౌడ్ లతో పాటు డిప్యూటీ తసీల్దార్ సురేష్,సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రహీం,శ్రావణ్ ఎలెక్షన్ సీనియర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

# పేద గిరిజన కుటుంబంపై దాడి..

## కలం పేరుతో దౌర్జన్యాలు.. అతనిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్



**నసురుల్లాబాద్, జూన్ 19 (ప్రజావాణి):** నసురుల్లాబాద్ మండలంలోని హాజీపూర్ గ్రామం రాజేశ్వర్ తండాకు చెందిన ఓ పేద గిరిజన కుటుంబంపై జరిగిన దాడి ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. బాధితుడు మోహన్ తెలిపిన వివరాల ప్రకారం, అదే గ్రామానికి చెందిన ఒల్లపు భాగయ్య గ్రామ మధ్యలో అందరూ చూస్తుండగానే తనను కలం పేరుతో దౌర్జన్యంగా భౌతిక దాడికి పాల్పడిన ఆరోపణలు ఉన్నాయి.అంతేకాకుండా, మోహన్ కుటుంబ సభ్యులైన భార్య, పిల్లలను సైతం అసభ్య పదజాలంతో దూషించి అవమానపరిచినట్లు తెలిపారు. తన వాహనంతో గుద్ది చంపేస్తానంటూ బెదిరింపులకు పాల్పడడమే కాకుండా, కుటుంబ సభ్యులందరి ప్రాణాలు హచ్చరికలో భయభ్రాంతులకు గురిచేసినట్లు బాధిత కుటుంబం వాపోయింది.

"నన్ను పోలీసులు కూడా ఏమీ చేయలేరు" అంటూ బహిరంగంగా బెదిరింపులకు దిగినట్లు బాధితుడు పేర్కొన్నాడు. ఈ ఘటనతో ఇప్పటికీ ఆత్రంకంగా వణికిపోతున్న గిరిజన కుటుంబం తీవ్ర ఆందోళనకు గురైందని గ్రామస్తులు తెలిపారు.ఇదిలా ఉండగా, ఒల్లపు భాగయ్య గ్రామంలో పలువురిని బెదిరిస్తూ తరచూ వివాదాలు సృష్టిస్తున్నాడని, కొందరిపై దాడులకు కూడా పాల్పడుతున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అతని ప్రవర్తన కారణంగా గ్రామంలో శాంతిభద్రతలకు భంగం కలుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.పేద గిరిజన కుటుంబంపై జరిగిన ఈ ఘట నను అధికారులు సీరియస్‌గా తీసుకుని పూర్తి స్థాయిలో విచారణ జరిపి, ఆరోపణలు నిజమైతే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామంలో భయాందోళనలకు కారణమవుతున్న వ్యక్తులపై పోలీసులు తక్షణమే స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# సింగరేణిపై బీజేపీ చిల్లర రాజకీయాలు మానుకోవాలి



**హైదరాబాద్, జూన్ 19:** సింగరేణిపై బీజేపీ ఇకనైనా చిల్లర రాజకీయాలు మానుకోవాలి ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు. సింగరేణి సంస్థపై మాట్లాడే నైతిక అర్హత గానీ, అక్కడ పర్యటించే హక్కు గానీ బీజేపీకి ఎంతమాత్రం లేదని ఆయన స్పష్టం చేశారు. బొగ్గు బ్లాకులను ప్రైవేటుపరం చేయాలని నిర్ణయించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్న బీజేపీ నాయకులు.. ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని సింగరేణికి వెళ్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఈ చర్యల ద్వారా బీజేపీ ఎంతటి దౌర్భాగ్య స్థితిలో ఉందో స్పష్టం గా అర్థమవుతోందని ఎద్దేవా చేశారు. సింగరేణి సంస్థను దెబ్బతీసేందుకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసి కుట్రలు పన్నుతున్నాయని అద్దంకి దయాకర్ ఆరోపించారు. పైకి మాత్రం వేర్వే రుగా నటిస్తున్నప్పటికీ.. ఈ రెండు పార్టీలు రాజకీయ మిత్రులని విమర్శించారు. సింగరేణిని చుట్టుముట్టి ఇరు పార్టీలు చేస్తున్నవి కేవలం రాజకీయాలేనని మండిపడ్డారు. దేశంలో బొగ్గు గనులను ప్రైవేటీకరిస్తున్న విధానంపై, సింగరేణిని ప్రైవేటుపరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై కిషన్ రెడ్డి తక్షణమే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బొగ్గు గనులను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్న బీజేపీకి, బొగ్గు నిల్వలపై మాట్లాడే అర్హత ఎక్కడిదని నిలదీశారు. సింగరేణి సంస్థను ప్రైవేటీకరణ ముప్పు నుంచి కాపాడింది, నిరంతరం ఆదుకుంటున్నది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అద్దంకి దయాకర్ స్పష్టం చేశారు.

# రేవంత్ రెడ్డిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి



**హైదరాబాద్ :** ఇష్టారాజ్యంగా భూ విక్రయాలకు పాల్పడుతూ హైకోర్టు చేతిలో మొట్టికాయలు తింటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై క్రిమినల్ కేసులు (నమోదు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.రియల్ ఎస్టేట్ బ్రోకర్‌కు ఉన్న విలువలు రేవంత్ రెడ్డికి లేవని, సీఎం వ్యవహారంరియల్ ఎస్టేట్ వ్యాపారులు సిగ్గుపడే విధంగా ఉందని విమర్శించారు. సీఎం అనే పదాన్ని తీసేసి రియల్ ఎస్టేట్ బ్రోకర్ అని మార్చుకోవాలని సూచించారు. ఫ్యూచర్ సిటీ పేరుతో బెదిరించి ప్రయివేటు భూములు లాక్కుంటున్నారని ఆరోపించారు.హిల్ట్ పాలసీ దేశంలో అతి పెద్ద భూ కుంభకోణమని పేర్కొన్నారు. హిల్ట్ పేరుతో 6 లక్షల కోట్ల రూపాయల దందా చేస్తున్నారని పేర్కొన్నారు.హిల్ట్ పాలసీపై ఛార్జ్ షీట్ రిలీజ్ చేస్తామని హెచ్చరించడంపై మండిపడ్డారు. పేద ప్రజలు బంజారాహిల్స్‌లో ఉండవద్దా...? అంటూ ప్రశ్నించారు.ఏసీబీ ఆఫీసు ముందు ఉన్న భూమిని వేలానికి పెట్టారని ఆరోపించారు. కాంగ్రెస్ సర్కార్‌ది ప్రజా పాలన కాదు. ప్రజా దోపిడీ పాలన ని విమర్శించారు. కేంద్రం కోటా ప్రకారమే ధాన్యం కొంటామని చేసిన ప్రకటననురైతులు రోడ్ల మీదకు రాకముందే ప్రభుత్వం ఇచ్చిన స్టేట్మెంట్ ను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు.

# ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ జూన్ 25 నుంచి వెబ్ ఆప్షన్లు



తెలంగాణ రాష్ట్రంలో ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి కౌన్సెలింగ్ ప్రక్రియ ఈరోజు నుంచి ప్రారంభం కానుంది. విద్యార్థులు ఈరోజు నుంచి స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. 22వ తేదీ నుంచి పది, ఇంటర్ విద్యార్హత, క్యాస్ట్, ఇన్‌కమ్ ధ్రువపత్రాల పరిశీలనకు హాజరు కావాలి. దీనికోసం రాష్ట్రవ్యాప్తంగా 37 హెల్ప్‌లైన్ సెంటర్లను ఏర్పాటు చేశారు. కాలేజీలు, కోర్సుల కోసం వెబ్ ఆప్షన్లు : ఈ సారి కొత్తగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని శాతవాహన వర్సిటీ పరిధిలోని హుస్నాబాద్ ఇంజినీరింగ్ కళాశాలలో సైతం సెంటర్‌ను కేటాయించినట్లు ఎప్‌సెట్ ప్రవేశాల కన్వీనర్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన వెల్లడించారు. సర్టిఫికేట్ వెరిఫికేషన్ పూర్తయితేనే కన్వీనర్ కోటాలో కౌన్సెలింగ్ ద్వారా సీటు కోసం పోటీపడేందుకు అవకాశం ఉంటుంది. జూన్ 25వ తేదీ నుంచి విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న కళాశాలలు, కోర్సులను ఎంచుకునేందుకు వెబ్ ఆప్షన్లు ఇవ్వాల్సి ఉంటుంది.ఇదీ షెడ్యూల్...జూన్ 19 నుంచి 28: ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవాలి.22 నుంచి 29 : సర్టిఫికెట్ వెరిఫికేషన్.జూన్ 25 నుంచి జులై 01: వెబ్ ఆప్షన్ల ఎంపిక ప్రక్రియ.జులై 4వ తేదీలోపు : మాక్ కౌన్సెలింగ్ సీట్ల కేటాయింపు ఉంటుంది.జులై 5 నుంచి 7 : అవసరమైతే వెబ్ ఆప్షన్లు మార్చుకోవడం, లేదంటే మాక్ కౌన్సెలింగ్ ఆప్షన్లే ఫైనల్ వంటివి చేసుకోవచ్చు.జులై 10లోపు : ఫస్ట్ ఫేజ్ సీట్ల కేటాయింపు24వ తేదీ నాటికి స్పష్టత : ఈసారి ఎప్‌సెట్ ఇంజినీరింగ్ పరీక్షలో 1,44,704 మంది కనీస అర్హత మార్కులు సాధించారు. సాధారణంగా ప్రతి ఏటా 90 వేల నుంచి 95 వేల మంది కౌన్సెలింగ్‌కు హాజరవుతుండగా దాదాపు 80 వేల మంది ఇంజినీరింగ్ కళాశాలల్లో సీట్లు పొందుతున్నారు. గత ఏడాది కన్వీనర్ కోటా కింద సుమారు 92 వేల సీట్లు ఉన్నాయి. ప్రస్తుత సంవత్సరానికి సీట్ల పూర్తి వివరాలు ఈ నెల 24వ తేదీ నాటికి తేలనుంది.వార్షికాదాయం రూ.2.50 లక్షల లోపు ఉంటేనే ఫీజు రీయింబర్స్‌మెంట్ : కుటుంబ వార్షిక ఆదాయం రూ.2.50 లక్షల లోపు ఉంటేనే ప్రభుత్వం ఏ విద్యార్థికైనా ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించనుంది. సంబంధిత తహసీల్దారు ఇచ్చిన తాజా ఇన్‌కమ్ సర్టిఫికెట్‌ను సర్టిఫికెట్ వెరిఫికేషన్ సందర్భంగా అధికారులకు సమర్పిస్తేనే ఉపకార వేతనాలను పొందేందుకు విద్యార్థులు అర్హులు అవుతారు. గ్రామీణ, పట్టణ, నగర అన్ని ప్రాంతాలవారికీ ఇదే నిబంధన వర్తిస్తుందని ప్రభుత్వం పేర్కొంది.వారికి మొత్తం ప్రభుత్వమే చెల్లింపు : ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు ఫీజు ఎంత ఉన్నా ప్రస్తుతం ఆ మొత్తాన్ని ప్రభుత్వమే రీయింబర్స్‌మెంట్ ద్వారా చెల్లిస్తుంది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పరిధిలోని జూనియర్ కళాశాలల్లో ఇంటర్ చదివి, ఎప్‌సెట్‌లో ర్యాంకు సాధించిన వారికి కూడా పూర్తి బోధనా రుసుములను సర్కారే చెల్లిస్తుంది. 10 వేలలోపు ర్యాంకు పొందిన వారికి మాత్రమే సామాజికవర్గాలతో సంబంధం లేకుండా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను చెల్లించేందుకు అవకాశం ఉంది.వారం రోజుల్లోనే ఫలితాలు : ఎప్‌సెట్ (జూగ్రాజజు) ఫలితాలను మే 17వ తేదీన అధికారులు విడుదల చేశారు. గతేడాది కంటే ఇంజినీరింగ్‌లో ఈసారి 0.1 శాతం ఉత్తీర్ణత పెరిగింది. ఇంజినీరింగ్ విభాగంలో 1,97,241 మంది విద్యార్థులు పరీక్షకు హజరుకాగా 1,44,704 మంది మంది విద్యార్థులు అర్హత సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ స్ట్రీమ్‌లో 84,954 మంది విద్యార్థులు పరీక్ష రాస్తే, 73,294 మంది ప్రవేశాలకు అర్హత సాధించారు. ఈసారి ఎప్‌సెట్ పరీక్షలు ముగిసిన వారం రోజుల్లోనే ఫలితాలను ప్రకటించారు.

# మాదక ద్రవ్యాల రవాణాకు సరికొత్త 'స్మార్ట్ డ్రగ్' దందా

## 'ఈగల్' నివేదికలో నమ్మలేని నిజాలు



టెక్నాలజీ ప్రపంచాన్ని మార్చేస్తే, అదే టెక్నాలజీని వాడుకుంటూ మత్తు వ్యాపారులు వేస్తున్న మైండ్ బ్లోయింగ్ ఎత్తుగడలు చూసి అటు ఇంటెలిజెన్స్ వర్గాలు, ఇటు పోలీసులు సైతం ఆశ్చర్యపోతున్నారు. పేరు, అడ్రస్‌కు పొంతన ఉండదు. కేవలం మీ చేతిలో ఉన్న మొబైల్‌లో ఒకే ఒక్క క్లిక్‌తో ఆర్డర్ ఇస్తే చాలు మత్తు పదార్థాలు నేరుగా మీ ఇంటి తలుపు తడుతున్నాయి. ఏకంగా మనం రోజువారీ వాడే క్యాబ్, డెలివరీ అగ్రిగేటర్ సర్వీసులను వాడుకుంటూ సాగుతున్న ఈ సరికొత్త 'స్మార్ట్ డ్రగ్' దందా ఏంటి? ఈ స్మార్ట్ డ్రగ్ నెట్‌వర్క్ వెనుక ఉన్న ఆ అంతర్జాతీయ కింగ్‌పిన్స్ ఎవరు ఈగల్ అధికారులు నివేదికలో బయటపెట్టిన ఆ నమ్మలేని నిజాలు ఏంటనేది ఈ కథనం ద్వారా తెలుసుకుందాం.డార్క్‌వెబ్ వేదికగా ఈ దందా : మాదకద్రవ్యాల రవాణా కోసం విక్రేతలు సరికొత్త ఎత్తులు వేస్తున్నారు. పాత పద్ధతులకు స్వస్తి చెప్పి, టెక్నాలజీని ఆయుధంగా చేసుకుంటున్నారు. క్రయవిక్రేతల పేర్లు బయటపడకుండా ఉండేందుకు డార్క్?వెబ్ వేదికగా ఈ దందా నడిపిస్తున్నారు. కొనుగోలుదారులు డార్క్ వెబ్‌లో తప్పుడు పేరు, తప్పుడు చిరునామా ఇస్తూ కేవలం ఫోన్ నంబర్ మాత్రం అసలైంది ఇస్తున్నారు. పార్సిల్ బుక్ అవ్వగానే వచ్చే బుకింగ్ నంబర్ ఆధారంగా అది ఎక్కడికి వచ్చిందో ట్రాక్ చేస్తూ కష్టమర్లే నేరుగా కొరియర్ కార్యాలయానికి వెళ్లి సరుకును తెచ్చుకుంటున్నారు.ఈ-కామర్స్ వెబ్‌సైట్ల ద్వారా విక్రయం : హైదరాబాద్‌లో గంజాయి చాక్లెట్లను ఏకంగా ఈ-కామర్స్ వెబ్‌సైట్ల ద్వారా విక్రయిస్తుండటం కలకలం రేపుతోంది. ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుంటే చాలు హోమ్ డెలివరీ సర్వీస్‌లాగా ఇంటికే సరఫరా చేస్తున్నా రు. నెదర్లాండ్స్, బెల్జియం, ఫ్రాన్స్ వంటి దేశాల నుంచి అంతర్జాతీయ కొరియర్ సంస్థల ద్వారా ఈ మత్తు పదార్థాలు నగరానికి వస్తున్నట్లు ఈగల్ అధికారులు గుర్తించారు.ఆఫ్రికా దేశస్తులదే ప్రధాన పాత్ర : కొకైన్, హెరాయిన్ వంటి ఖరీదైన మత్తుమందుల సరఫరాలో ఆఫ్రికా దేశస్తులదే ప్రధాన పాత్ర అని ఈగల్ నివేదిక వెల్లడించింది. ఒకే వ్యక్తి వేర్వేరు దేశాల నకిలీ పాస్‌పోర్టులతో దేశంలోకి వస్తున్నారని తేలింది. ఒకవేళ దొరికిపోతే ఒక దేశం పాస్‌పోర్టును బయటపెట్టి బెయిల్ రాగానే మరో దేశం పాస్‌పోర్టుతో పారిపోతున్నారని అధికారులు నిర్ధారించారు."అఫెండర్ మొదట దొరికాడు అంటే ఫారెన్? రెసిడెన్స్? రిజిస్ట్రర్? ఆఫీస్? ప్రతి రాష్ట్రంలో ఉంటుంది. వారికి వీళ్లను అప్పగించాలి. అప్పుడు వారు డిటెన్షన్?కు ఏర్పాటు చేస్తారు. అయితే ఇలా దొరికిన వారి డేటా అంతా డిజిటల్? కాదు, కాబట్టి వాళ్లు వేరే పాస్?పోర్ట్? తీసుకుని మళ్లీ వస్తారు" – వివేకానందరెడ్డి, విశ్రాంత ఎక్సైజ్ డీసీహవాలా మార్గంలో రూ.కోట్లు : కేటుగాళ్లు మత్తు మందుల విక్రయంతో ఆర్జించిన రూ.కోట్లాది మొత్తాన్ని హవాలా మార్గంలో తమ దేశాలకు చేరవేస్తున్నారు. నైజీరియా నుంచి దుస్తుల కొనుగోళ్ల కోసం వచ్చే వ్యాపారులకు డ్రగ్స్ విక్రేతలు ఇక్కడి డబ్బును ఇవ్వడం, వారు ఆ డబ్బుతో దుస్తులు కొని నైజీరియాకు ఎగుమతి చేయడం, తిరిగి అక్కడ ఆ సరుకు అమ్మిన సొమ్మును డ్రగ్ కింగ్‌పిన్స్ ఖాతాల్లో జమ చేయడం వంటి పక్కా స్కెచ్‌తో హవాలా దందాను నడిపిస్తున్నారు. ఆన్‌లైన్ మాయాజాలంతో యువతను నిర్వీర్యం చేస్తున్న ఈ అంతర్జాతీయ డ్రగ్ మాఫియా నెట్‌వర్క్‌ను కూకటివేళ్లతో పెకిలించేందుకు పోలీస్ యంత్రాంగం సరికొత్త అస్త్రాలను సిద్ధం చేస్తోందని అధికారులు చెబుతున్నారు.

# విద్యాసంస్థల్లో ర్యాంక్స్ ఇంపార్టెంట్ కాదు.. సేఫ్ ఎన్విరాన్మెంట్



**హైదరాబాద్, జూన్ 19:** మైనర్లు డ్రైవింగ్ చేస్తే అస్సలు క్షమించమని హైదరాబాద్ సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. ఈరోజు(శుక్రవారం) హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో 'స్కూల్ పిల్లల భద్రత'పై స్కూల్ యాజమాన్యాలు, సంబంధిత శాఖలతో ట్రాఫిక్ పోలీసులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. సిటీ పరిధిలో 3500లకు పైగా స్కూల్స్ ఉన్నాయని, వీటిలో 12 లక్షలకు పైగా విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. సేఫ్ స్కూల్ ఎన్విరాన్మెంట్ క్రియేట్ చేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పాటించడం అన్నది అలవాటుగా మారాలని సూచిం చారు.విద్యాసంస్థల్లో ర్యాంక్స్ ఇంపార్టెంట్ కాదని.. సేఫ్ ఎన్విరాన్మెంట్ ముఖ్యమని సీపీ స్పష్టం చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో స్కూల్ బస్సు డ్రైవర్లు పట్టుబడుతున్నారని తెలిపారు. విద్యార్థులు స్కూల్‌కు ఏ విధంగా వస్తున్నారనే దానిపై స్కూల్ యాజమాన్యం వద్ద పూర్తి రూట్‌మ్యాప్ ఉండాలన్నారు. పిల్లలు పాఠశాలకు వస్తున్నారంటే.. ఏం జరిగినా స్కూల్ యాజమాన్యానిదే బాధ్యత అని తేల్చిచెప్పారు.స్కూల్ బస్సులను నడిపే డ్రైవర్స్‌పై నిఘా ఉంచాలని సీపీ సూచించారు. ట్రాఫిక్ వాలంటీర్లు, మార్షల్స్‌ను విద్యాసంస్థలు నియమించుకోవాలని అన్నారు. పిల్లలు తెలిసీ తెలియక నేరాల్లో ఇన్వాల్వ్ అవుతున్నారని.. పిల్లలపై టీచర్స్, పేరెంట్స్ పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. స్కూల్ పరిసరాల్లో ఖచ్చితంగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. స్కూల్ పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులు అమ్మడం నేరమని... అలాంటి వాటిపై పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. దేశవ్యాప్తంగా ప్రతిరోజు 45 మంది విద్యార్థులు యాక్సిడెంట్లో చనిపోతున్నారని, యాక్సిడెంట్లు మర్డర్ల కంటే ప్రమాద కరమన్నారు. అందుకే స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించాలని సీపీ సజ్జనార్ వెల్లడించారు.

# మళ్లీ పెరిగిన ఆర్ఎన్ఆర్ ధాన్యం ధర



**(మహబుబాబాద్):** మహబుబాబాద్ జిల్లా కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో ఆర్ఎన్ఆర్ ధాన్యం ధరలు రోజురోజుకు పెరుగుతూ ఉన్నాయి. గురువారం మార్కెట్‌కు 27 మంది రైతులు 643 బస్తాల ధాన్యం తీసుకురాగా, ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ (ఈ-నామ్) విధానంలోని ఈ-వేలంలో క్వింటాకు గరిష్ఠంగా రూ.3,236, కనిష్ఠంగా రూ.1889, సగటున రూ.2721 ధరలు నమోదయ్యాయి. ఈ సీజన్‌లో ఆల్‌టైం రికార్డు గరిష్ఠ ధర నమోదు కావడం విశేషం.మహబూబాబాద్ జిల్లా కేసముద్రం స్టేషన్ కిష్టాపురానికి చెందిన మహిళా రైతు ఆగె మోహనమ్మ ఆరు బస్తాల ధాన్యం తీసుకురాగా, క్వింటాకు రూ.3236 ధర రావడంతో ఆమె హర్షం వ్యక్తం చేస్తోంది. గరిష్ఠ ధర ఒకే రైతుకు దక్కినప్పటికీ ధాన్యం ధర రూ.3వేల మార్కుగరిష్ఠ ధర ఒకే రైతుకు దక్కినప్పటికీ ధాన్యం దాటింది. ఇక సగటు ధర బుధవారం రూ.2,589 ఉండగా తాజాగా రూ.2,721కి పెరగడం గమనార్హం.

# ఫోన్ ట్యాపింగ్ కేసు.. చికోటి ప్రవీణ్ సంచలన విషయాలు వెల్లడి



**హైదరాబాద్:** ఫోన్ ట్యాపింగ్ కేసులో బీజేపీ అధికార ప్రతినిధి చికోటి ప్రవీణ్ విచారణ ముగిసింది. దాదాపు గంటన్నరపాటు ప్రవీణ్‌ను సిట్ అధికారులు విచారించి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ సిట్ కార్యాలయంలో ఆయనను అధికారులు విచారించారు. విచారణకు ముందు సిట్ కార్యాలయం ఎదురుగా ఉన్న అమ్మవారి దేవాలయంలో దర్శనం చేసుకున్నారు చికోటి ప్రవీణ్. సిట్ విచారణ అనంతరం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ.. 'ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చాను. మా ఫోన్లు ట్యాప్ చేసి వ్యక్తిగత విషయాలను విన్నారు. ఊహించిన దానికన్నా ఘోరంగా ఫోన్ల ట్యాపింగ్ జరిగినట్లు విచారణలో నాకు అర్థమైంది. నేను 200మంది ఫోన్లు మాత్రమే ట్యాప్ అయ్యాయని అనుకున్నా. కానీ ఆ జాబితా రెండు వేలకు పైగా ఉంది. నాకు దగ్గరిగా ఉన్న వారి ఫోన్లనూ విన్నారు. విచిత్రం ఏమిటంటే, ఎక్కువగా బీఆర్ఎస్ నాయకులకు సంబంధించిన ఫోన్లనే ట్యాప్ అయ్యాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల భార్యలు, పనిమనుషులకు సంబంధించిన ఫోన్లను ట్యాప్ చేశారు.రాధా కిషన్ రావు ఎవరో తెలియదని కేసీఆర్ అన్నారు. ఆయన నియామకానికి సంబంధించిన జీవో తెచ్చింది కేసీఆర్ కాదా?. ఇలాంటి నీచమైన రాజకీయాలు ప్రపంచంలో బీఆర్ఎస్ తప్ప ఎవరూ చేయరు. ఇది ముమ్మాటికీ కేసీఆర్, కేటీఆర్ చేయించిన ట్యాపింగే. రాధా కిషన్ రావు ఆస్తులపై విచారణ చేయించాలి. లేదంటే కేంద్ర దర్యాప్తు సంస్థలకు లేఖలు రాస్తాం. సీఎం రేవంత్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ కేసును పారదర్శకంగా విచారణ చేయించాలి. నాపై ఈడీ దాడులు జరగడానికి ముందే నా ఫోన్ సంభాషణలు విన్నారు. ఈ కేసు నిందితులకు నార్కో అనాలిసిస్ పరీక్ష నిర్వహిస్తే అసలు నిజాలు బయటకు వస్తాయి' అని తెలిపారు.కాగా, బీఆర్ఎస్ హయాంలో తన ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు తెలంగాణ డీజీపీకి చికోటి ప్రవీణ్ ఫిర్యాదు చేశారు. టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధా కిషన్ రావు ట్యాపింగ్ చేసినట్లు ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారణలో చికోటి ఫోన్ ట్యాప్ అయినట్లు గుర్తించిన సిట్ అధికారులు నేడు విచారణకు పిలిచి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com